# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 234 | గురువారం 21 -08 -2025 | పేజీలు : 12 | వెల-3


## ఇళ్లు లేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే పూర్తవ్వాలి



**గృహ నిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**

**వచ్చే ఏడాది మార్చి కల్లా 10 లక్షల ఇళ్ల నిర్మాణం**

**నెల రోజుల్లో 3 లక్షల కుటుంబాలకు గృహప్రవేశాలు**

2లో

రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిళ్లు ఉండాలని... ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశించిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు.

## అటవీశాఖ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి... పవన్ కల్యాణ్ ఆగ్రహం

శ్రీశైలం అడవిలో ఫారెస్ట్ అధికారులపై దాడి ఘటన

ఘటనపై తీవ్రంగా స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఎమ్మెల్యే, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారణకు ఆదేశం

విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

2లో



ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలో బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న అటవీ శాఖ ఉద్యోగులతో ఘర్షణకు దిగి, దాడికి పాల్పడ్డ ఘటన గురించి శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ ఘటనల్లో శాసనసభ్యుడు, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారించి సవివరంగా నివేదిక ఇవ్వాలని ఆదేశించాను. బాధ్యులపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టంగా చెప్పాను. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం... చట్టాలను అతిక్రమించి క్రిమినల్ చర్యలకు పాల్పడి ఏ

## మంత్రుల తొలగింపు బిల్లుపై రాహుల్ గాంధీ స్పందన



**అరెస్ట్ అయిన మంత్రులను తొలగించే బిల్లుపై తీవ్ర వివాదం**

**దేశాన్ని మధ్యయుగంలోకి తీసుకెళ్తోందన్న రాహుల్ గాంధీ**

**ఇది రాజకీయ కక్ష సాధింపులకు దారితీస్తుందని ఆందోళన**

**పారదర్శకత కోసమేనని స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రస్తుతం పార్లమెంటులో బిల్లుపై కొనసాగుతున్న చర్చలు**

**ప్రజాస్వామ్య విలువలకు ఇది గొడ్డలిపెట్టు అన్న ప్రతిపక్షాలు**

క్రిమినల్ కేసుల్లో అరెస్ట్ అయిన మంత్రులను వెంటనే పదవి నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న బిల్లు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ బిల్లు దేశాన్ని మధ్యయుగంలోకి నెట్టివేస్తుందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, రాజకీయ కక్ష సాధింపులకు అవకాశం ఇస్తుందని ఆయన ఆరోపించారు.

## రేపు ఢిల్లీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న ముఖ్యమంత్రి

రేపు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ప్రయాణం

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

2లో



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి పయనమవుతారని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలకు చెందిన జాతీయ స్థాయి నేతలు, ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఇండియా కూటమి ఉమ్మడి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు.





# ఏదీ ఫుడ్ సేఫ్టీ?

2లో

- స్వీట్ షాపుల్లోని పాలలో ఈగలు, దోమలు
- పరిమితికి మించి కృత్రిమ రంగులు
- ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడుల్లో వెలుగులోకి...

కరీంనగర్‌లో స్వీట్ షాపుల్లోకి వెళ్లి స్వీట్లు, ఇతర ఆహారపదార్థాలు తీసుకుంటున్నారా?... జాగ్రత్తసుమా... స్వీట్లపై ప్రమాదకరమైన బల్లుల మలం, స్వీట్ల తయారీకి ఉపయోగించే పాలలో ఈగలు, దోమలు ఉంటున్నాయి. స్వీట్లు తయారు చేసే దుకాణాల్లో డ్రైనేజీ సిస్టం సరిగాలేక పోవడంతో ఎక్కడి మురికి అక్కడే ఉండి తీవ్ర దుర్వాసన వెలువడుతున్నది. ఈ విషయాలన్నీ బుధవారం కరీంనగర్ ఫుడ్ సేఫ్టీ అధికారులు మూడు స్వీట్ షాపుల్లో జరిపిన తనిఖీల్లో వెలుగు చూశాయి. కొందరు వ్యాపారులు కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. నాణ్యతలేని ఆహారపదార్థాలతో తీవ్రమైన జబ్బుల బారినపడుతూ ఆర్థికంగా, శారీరకంగా, అన్ని రకాల ప్రజలు నష్టపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీలు, స్వీట్ షాపులు, ఇతర ఆహారపదార్థాలు విక్రయించే వారు పరిశుభ్రతను పాటించడంలేదనే విషయం గతంలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు జరిపిన దాడుల్లో వెల్లడైంది. అయినా వ్యాపారుల వైఖరిలో మార్పు రావడం లేదు. ఈ అక్రమ కల్తీ, నాణ్యత లేని, నకిలీ దందాలను అరికట్టాల్సిన ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించకుండా ఫిర్యాదులు అందిన సందర్భాలోనే దాడులు చేస్తున్నారనే విమర్శలున్నాయి.

## రాజీనామా చేసి రా.. జగన్..



'పులివెందుల ప్రజలు జగన్‌ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇంత వరకు అసెంబ్లీకి రాలేదు. పులివెందుల సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. ఇక పులివెందుల ప్రజలు జగన్‌కు ఎందుకు ఓటు వేస్తారు?' అని టీడీపీ నేత మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బీటెక్ రవి) ప్రశ్నించారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదని ఆరోపిస్తున్న జగన్... ఎమ్మెల్యేగా రాజీనామా చేసి వస్తే పులివెందుల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ పడదామని రవి సవాల్ విసిరారు.

## నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి... సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలిలో తీవ్ర విషాదం

పాఠశాల సమీపంలోని నీటి కుంట లో పడి ఆరుగురు చిన్నారుల మృతి

మృతులంతా ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులుగా గుర్తింపు

ఆడుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కుంట లో పడిపోయిన చిన్నారులు

ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆవేదన

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఆడుకోవడానికి వెళ్లిన ఆరుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు నీటి కుంటలో పడి ప్రాణాలు

## 'ప్రధానమంత్రి, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు' పై ప్రతిపక్షాల ఫైర్



రాజ్యాంగ విరుద్ధమంటూ మండిపడ్డ ప్రియాంకా గాంధీ

నియంతృత్వ పోకడలకు దారితీసేలా ఉందని నేతల విమర్శ

రాజకీయ ప్రత్యర్థుల నుంచి అధికారం లాక్కునే ఆయుధం

## పిఠాపురం మహిళలకు పవన్ కల్యాణ్ శ్రావణ శుక్రవారం కానుక

10 వేల మందికి చీరలు, పసుపు, కుంకుమల పంపిణీకి ఏర్పాట్లు

పాదగయ క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాల నిర్వహణ

ఆగస్టు 22న ఐదు విడతలుగా కార్యక్రమం

కూపన్ల ఆధారంగా సమయాల కేటాయింపు

ఏర్పాట్లలో పోలీసులు, జనసేన వాలంటీర్లు

2లో



# ఇళ్లు లేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే పూర్తవ్వాలి

బుధవారం నాడు సచివాలయంలో గ ృహ నిర్మాణ శాఖపై అధికారులతో సమీక్షించిన సీఎం....రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

**త్వరలో 2,73,709 మంది లబ్ధిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు** రాష్ట్రానికి పీఎంఏవై(అర్బన్)బీఎల్సీ, పీఎంఏవై (గ్రామీణ్), పీఎం జన్ మన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా... వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గ ృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గ ృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పీఎం జన్ మన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గ ృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు.

**తుది దశకు 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం**

2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చదరపు అడుగుల విస్తీర?ం కలిగిన 45,848 ఇళ్లు, 365 చదరపు అడుగుల విస్తీర?ం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర?ం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది.

# ఏదీ ఫుడ్ సేఫ్టీ?

**నామమాత్రంగా కేసులు** కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తున్న వ్యాపారులపై నామమాత్రంగా కేసులు నమోదు చేసి, జరిమానాలతో సరిపెడుతుండడంతో నాణ్యతలేని వస్తువులు తయారు చేసేవారికి భయంలేకుండా పోతున్నదని ప్రజలు విమర్శిస్తున్నారు. కరీంనగర్‌లో ఇటీవల విజిలెన్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్, కొంత కాలం క్రితం టాస్క్‌ఫోర్స్, సివిల్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో కల్తీ తినుబండారాలు, నాసిరకం పప్పు దినుసులు, పశువుల కొవ్వుతో తయారైన వనస్పతి, కల్తీ ఇంజన్ ఆయిల్, నకిలీ డిస్టిల్డ్ వాటర్, నకిలీ వాహన విడి భాగాలు, కల్తీ పెట్రోల్, డీజిల్, చివరకు పశువుల ఔషధాలలో కూడా నకిలీ దందాలు వెలుగుచూశాయి. కరీంనగర్‌లో కొంతకాలం క్రితం ఫుడ్‌సేఫ్టీ అధికారు పలు హోటళ్లు, బేకరీలు, ఇతర ఆహార తయారీ కేంద్రాలను తనిఖీ చేయగా ఆహారపదార్థాల తయారీలో క ృత్రిమ రంగుల వాడుతున్నట్లు గుర్తించారు. కేక్‌లు, ఇతర బేకరీ పదార్థాల్లో గడువు ముగిసిన రంగులు వాడుతున్నట్లు వెల్లడైంది. కిచెన్ అపరిశుభ్రంగా ఉండడంతో హెచ్చరించారు. అయినా వ్యాపారులు తమ తీరు మార్చుకోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కలుషిత ఆహారంతో వ్యాధులు** ప్రతి సంవత్సరం లక్షలాది మంది కలుషితమైన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల కలిగే ఆహార సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు, రసాయన కలుషితాలతో వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ఆహారం ద్వారా సంక్రమించే వ్యాధులు విషపూరితమైనవి.

**కరీంనగర్‌లోని స్వీట్‌షాపుల్లో ఫుడ్‌సేఫ్టీ దాడులు....** రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాలతో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ ఖలీల్, గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంకిత్‌రెడ్డి బ ృందం కరీంనగర్‌లోని అనిల్ స్వీట్స్ బేకరి (టవర్ సర్కిల్), ఆనంద్ స్వీట్స్ (టవర్ సర్కిల్), మహారాజా స్వీట్ (ముకరంపుర)లో బుధవారం దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో స్వీట్స్ తయారు చేసే కిచెన్ అపరిశుభ్రంగా ఉందని, తయారు చేసిన స్వీట్స్ భద్రపరచడంలో లోపాలు ఉన్నాయని ఫుడ్‌సేఫ్టీ అధికారులు తెలిపారు. స్వీట్స్‌పైన బల్లుల మలం గుర్తించామని, స్వీట్స్ తయారీ కిచెన్‌లో డ్రైనేజ్ బ్లాక్ అవడంతో దుర్వాసన వెదజల్లుతోందన్నారు. కిచెన్‌లో నిలువ ఉంచిన పాలలో ఈగలు, దోమలు పడి ఉన్నాయని తెలిపారు. స్వీట్స్ తయారీలో పరిమితికి మించి క ృత్రిమ రంగులు ఉపయోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. స్వీట్స్ తయారీ చేసేటప్పుడు సిబ్బది ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నారు. ఆనంద్ స్వీట్స్, మహారాజా స్వీట్స్‌లో లోపాలు గుర్తించిన స్వీట్స్‌ను వెంటనే పారవేశామని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. ఆనంద్ స్వీట్ హౌస్‌లో 20 లీటర్ పాలను పారబోశామని, మహారాజా స్వీట్స్‌లో 10 కిలోల బాదుషా, మూడు కిలోల కారా పారవేసినట్లు తెలిపారు. తనిఖీ చేసిన స్వీట్స్ షాప్‌లలో శాంపిల్స్‌ను సేకరించి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించామన్నారు.

# తిరుమలకూ ఫ్రీ బస్!



స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తే ఏటా పాతిక లక్షల మందికి పైగా మహిళా ప్రయాణికులకు లబ్ధి చేకూరనుంది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వంపై అదనంగా రూ.23 కోట్ల వరకూ భారం పడనుంది. ఈనెల 15వ తేదీ నుంచీ రాష్ట్రవ్యాప్తంగా నిరీ?త ఆర్టీసీ బస్సుల్లో ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే తిరుపతి-తిరుమల మధ్య నడిచే ఆర్టీసీ బస్సుల్లో మాత్రం మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం వర్తించదని ప్రకటించిడం తెలిసిందే. దీనిపై వివిధ వర్గాల నుంచీ వచ్చిన విన్నపాలు, సలహాలు, సూచనలతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. దీంతో తిరుపతి-తిరుమల నడుమ మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వర్తింపజేయాలని ప్రాథమికంగా నిర?యానికి వచ్చినట్టు మంగళవారం ఆర్టీసీ ఛైర్మన్ ప్రకటించారు. ఆ నిర?యం అమల్లోకి వస్తే ప్రభుత్వంపై రూ. 23 కోట్లు అదనపు భారం పడనున్నప్పటికీ ప్రభుత్వం సంతోషంగానే దానికి సిద్ధపడుతున్నట్టు సమాచారం.

**ఏటా పాతిక లక్షల మందికి ప్రయోజనం** ప్రస్తుతం తిరుపతి-తిరుమల నడుమ 298 డీజిల్ బస్సులు, 64 ఏసీ సదుపాయంతో కూడిన ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. వీటిలో ఏసీ కలిగిన ఎలక్ట్రిక్ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం లేదు. మిగిలిన బస్సులు తిరుపతి-తిరుమల నడుమ రోజుకు 1160 ట్రిప్పులు (రానుపోను కలిపి ఒక ట్రిప్పు) తిరుగుతున్నాయి. వీటిల్లో రోజుకు 45 వేల మంది తిరుమల- తిరుపతి నడుమ ప్రయాణిస్తున్నారు. వీరిలో 35 శాతం మంది మహిళలు. అంటే 13,500 మంది ఆడవాళ్లు . వీరిలోనూ తెలంగాణ, కరా?టక, తమిళనాడు వారు పెద్ద సంఖ్యలోనే ఉంటారు. ఇక ఏపీకి చెందిన మహిళా ప్రయాణీకల సంఖ్య సగటున ఒక ట్రిప్పుకు 6 మంది చొప్పున ఉంటారని అంచనా. ఆ లెక్కన రోజుకు సుమారు 7 వేల మంది ఏపీ మహిళలు రాకపోకలు సాగిస్తున్నారు. నెలకు 2.10 లక్షల మంది, ఏడాదికి 23 లక్షల మంది వంతున కొండకు వెళ్ళి వస్తున్నట్టు ఆర్టీసీ అంచనాలు చెబుతున్నాయి. అయితే వీరిలో భక్తులే కాకుండా టీటీడీలో పనిచేస్తున్న వివిధ కేటగిరీల ఉద్యోగులు, చిరు వ్యాపారులు, కూలీలు సైతం వున్నారు.

**రూ.180 మిగులుతుంది** తిరుపతి-తిరుమల నడుమ దూరం 24 కిలోమీటర్లు. ఆర్టీసీ డీజిల్ బస్సుల్లో చార్జీ ఒక వైపునకు రూ.90లు. అంటే ఒక మహిళకు తిరుమలకు వెళ్లిరావడానికి 180 రూపాయలు ఖర్చవుతుంది. దీన్ని ఉచితం చేయడం వల్ల కుటుంబాలతో తిరుమల కొండకు వచ్చేవారికి ఎంతో ఉపశమనం కలుగుతుంది. అయితే తిరుమలకు ఉచితం చేస్తే ఆర్టీసీ మీద పడే భారం ఏడాదికి రూ. 23 కోట్లు. ఉచిత ప్రయాణ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి

రూ. 1960 కోట్ల ఆర్థిక భారాన్ని మోసేందుకు సిద్ధపడింది. ఈ 23 కోట్లు మోయలేనంత భారం కాదు. భక్తుల్లో సంతోషం నింపడానికి ఇది కారణం అవుతుంది. ఇవన్నీ పరిశీలించిన తర్వాతే ప్రభుత్వం ఉచిత నిర?యం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే అధికారికంగా ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది.

# రైతులను దోచేస్తున్నారు!

**కిలో రూ.30కి కొనుగోలుచేసి**

**రూ.60 పైగా విక్రయం**

**శ్రీపురం కూరగాయల మార్కెట్‌లో**

**వ్యాపారుల హవా**

**గిట్టుబాటు ధరలేక నష్టపోతున్న**

**అన్నదాతలు**

**శీతల గిడ్డంగి నిర్మించాలని వినతి**

కోటబొమ్మాళి మండలంలో చీపుర్లపాడు, చిన్నసాన, రేగులపాడు, కోటబొమ్మాళి, తర్లిపేట, జియ్యన్నపేట, సరియాబొడ్డపాడు, అక్కయ్యవలస, వాంద్రాడ, కురుడు, కన్నేవలస, విశ్వనాథపురం, నీలంపేట, మాసాహెబ్‌పేట, కొత్తపల్లి, సరియాపల్లి, సౌడాం, దుప్పిలపాడు, ఎత్తురా?ళ్ళపాడు, పొడుగుపాడు తదితర గ్రామాల్లో కూరగాయలను అధికంగా పండిస్తున్నారు. క్యాబేజీ, కాలీఫ్లవర్, క్యారెట్, బీర, బెండ, టమోట, కాకర, ఆనప, వంగ, దొండ, పొడువు చిక్కుడు, పొట్టి చిక్కుడు తదితర కూరగాయలను కోటబొమ్మాళి మండలం శ్రీపురం మార్కెట్‌కు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. అయితే ఇక్కడ వ్యాపారుల హవా నడుస్తోంది. ప్రస్తుతం బయట మార్కెట్‌లో ఏ కూరగాయ చూసినా కిలో రూ.60 నుంచి రూ.100 వరకు పలుకుతున్నాయి. ఇక్కడ మాత్రం రైతులకు ఇందులో సగంధర కూడా గిట్టుబాటు కావడం లేదు. కొత్తపేట, కోటబొమ్మాళి, టెక్కలికి చెందిన కొందరు వ్యాపారులు గంపలు, బ్యాగులతో మొత్తంగా తక్కువ ధరకు రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. అనంతరం అదే సరుకును బరంపురం, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాలకు లారీల్లో ఎగుమతి చేసి జేబులు నింపుకుంటున్నారు. కష్టపడి పండించిన తమకు కిలో రూ.30 నుంచి రూ.40 కూడా గిట్టుబాటు కావడం లేదని, వ్యాపారులు మాత్రం రూ.60 నుంచి రూ.100 పైగా అమ్ముకుంటున్నారని రైతులు వాపోతున్నారు. మార్కెట్‌లో కూరగాయలు నిల్వ ఉంచేందుకు శీతలీకరణ గిడ్డంగి లేకపోవడంతో వ్యాపారులు చెప్పిన రేటుకే అమ్ముతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారుల సిండికేట్‌పై అధికారులు కూడా చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంటున్నారు. కేంద్రమాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 2003లో శ్రీపురం కూరగాయల మార్కెట్‌లో శీతలగిడ్డంగి నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఎన్ని ప్రభుత్వాలు మారినా శీతలగిడ్డంగి మాత్రం నిర్మాణం కాలేదు. కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, అచ్చెన్నాయుడు స్పందించి శీతలగిడ్డంగి నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



# అటవీశాఖ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి... పవన్ కల్యాణ్ ఆగ్రహం

స్థాయిలో ఉన్నవారినైనా ఉపేక్షించకూడదని, ఇందుకు ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా ఒకటే అని, అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది. 'మేము తప్పు చేసినా బాధ్యులను చేయమని రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నేను కూడా శాసనసభలో స్పష్టంగా చెప్పాం. నిబద్ధతతో, నియంత్రణతో విధులు నిర్వర్తిస్తున్నాం. కాబట్టి ప్రజా జీవితంలో ఉన్నవారు ముందుగా తమను తాము నియంత్రించుకోవాలి. ఉద్యోగుల విధి నిర్వహణకు ఆటంకం కలిగించేవారు ఏ స్థాయిలో ఉన్నా చంద్రబాబు గారి నేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు.

# మంత్రుల తొలగింపు బిల్లుపై రాహుల్ గాంధీ స్పందన

బుధవారం నాడు ఢిల్లీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "అరెస్ట్ అయినంత మాత్రాన నేరం రుజువైనట్లు కాదు. కానీ ఈ బిల్లు ద్వారా ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు పాల్పడే ప్రమాదం ఉంది. ఇది న్యాయవ్యవస్థ స్వేఛను హరించడమే. అధికారం న్యాయాన్ని శాసించే పరిస్థితులు తలెత్తుతాయి" అని హెచ్చరించారు. అయితే, ఈ విమర్శలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటూ, అరెస్ట్ అయిన వ్యక్తి మంత్రి పదవిలో కొనసాగడం ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ గొంతు నొక్కేందుకే కేంద్రం ఇలాంటి చట్టాలు చేస్తోందని ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం పార్లమెంటులో ఈ బిల్లుపై చర్చ జరుగుతుండగా, రాబోయే రోజుల్లో దీని భవితవ్యం తేలనుంది. ఈ బిల్లు చట్టంగా మారితే, దేశ రాజకీయాల్లో మంత్రుల అధికారాలు, బాధ్యతలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# నీటికుంటలో పడి ఆరుగురు చిన్నారుల మ ృతి... సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

కోల్పోయారు. ఈ హ ృదయ విదారక ఘటన ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, చిగిలి గ్రామంలోని పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న శశికుమార్, కిన్నెర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ అనే ఆరుగురు విద్యార్థులు పాఠశాల సమీపంలో ఆడుకునేందుకు వెళ్లారు. అక్కడ ఉన్న ఓ నీటి కుంట వద్దకు చేరుకున్న చిన్నారులు, అదుపుతప్పి ప్రమాదవశాత్తు అందులో పడిపోయారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో మునిగి ఆరుగురూ అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**ఈ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది: సీఎం చంద్రబాబు** ఈ దురద ృష్టకర సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్రాభ్రాంతి వ్యక్తం చేశారు. ఆరుగురు చిన్నారులు ఒకేసారి మరణించడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన చెందారు. "ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు ఇలా అర్థాంతరంగా తనువు చాలించడం వారి కుటుంబాలకు తీరని లోటు. వారికి కడుపుకోత మిగిల్చింది. ఈ ఘటన అత్యంత బాధాకరం" అని పేర్కొన్నారు. మ ృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ముఖ్యమంత్రి, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# 'ప్రధానమంత్రి, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు' పై ప్రతిపక్షాల ఫైర్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'ప్రధాని, సీఎంలు, మంత్రుల తొలగింపు బిల్లు'పై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. రాజకీయ ప్రత్యర్థుల నుంచి అధికారాన్ని లాక్కునేందుకు బీజేపీ నేత ృత్వంలోని ఎన్డీయే సర్కారు చేస్తున్న కుట్ర అని ఆరోపించాయి. దేశాన్ని పోలీస్ రాజ్యంగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని, నియంత ృత్వం వైపు నడిపిస్తోందంటూ బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ బిల్లు చట్టంగా మారితే ప్రతిపక్షాలకు చెందిన సీఎంలను పదవి నుంచి దింపేయడం కేంద్రానికి సులభమవుతుందని పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ బిల్లుపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఎక్స్ వేదికగా స్పందించారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ఆమె ఆరోపించారు. రాజకీయ నేతల అవినీతిని అడ్డుకునేందుకే ఈ బిల్లు తెచ్చామంటూ బీజేపీ ప్రజల కళ్లకు గంతలు కడుతోందని విమర్శించారు. ప్రతిపాదిత బిల్లు చట్టంగా మారితే.. ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిపై తప్పుడు కేసుతో 30 రోజులకు పైగా జైలులో పెట్టి బీజేపీ అధికారాన్ని లాక్కుంటుందని ప్రియాంక ఆరోపించారు. బిల్లు అప్రజాస్వామికమని, దురద ృష్టకరమని ఆమె అన్నారు.

# పిఠాపురం మహిళలకు పవన్ కల్యాణ్ శ్రావణ శుక్రవారం కానుక

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గ మహిళలకు శ్రావణమాస కానుకను ప్రకటించారు. శ్రావణమాసంలో చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని, 10 వేల మంది మహిళలకు చీరలతో పాటు పసుపు, కుంకుమలను అందించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 22వ తేదీన పిఠాపురంలోని ప్రసిద్ధ శ్రీ పాదగయ క్షేత్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అక్కడి ఉమా కుక్కుటేశ్వరస్వామి, పురుహూతిక అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరపనున్నారు. ఈ వ్రతాల్లో పాల్గొనే మహిళలకు ఈ కానుకలను అందజేయనున్నారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు, రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఐదు విడతలుగా వరలక్ష్మీ వ్రతాలను నిర్వహిస్తారు. ప్రతి విడతకూ అంబిక, భ్రమరాంబ, చాముండి, దుర్గ, ఈశ్వరి అని అమ్మవార్ల పేర్లతో నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే మహిళల కోసం గురువారం నుంచే కూపన్ల పంపిణీ ప్రారంభం కానుంది. ప్రతి కూపన్‌పై నిర్దిష్ట సమయాన్ని ముద్రిస్తారు. మహిళలు తమకు కేటాయించిన సమయానికి ఆలయానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. మధ్యాహ్నం 1 గంట తర్వాత వచ్చే మహిళలకు కూడా కానుకలు అందజేస్తామని స్పష్టం చేశారు. ఈ బ ృహత్కార్యక్రమాన్ని దేవాలయ సిబ్బంది, పోలీసులు, జనసేన వాలంటీర్లు సమన్వయంతో పర్యవేక్షించనున్నారు.

# ముగిసిన గడువు

కూటమి ప్రభుత్వం 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' కింద ఈ నెలలో రైతులకు మొదటి విడత నగదు అందజేసిన సంగతి తెలిసిందే. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో 1,22,260 మంది ఖాతాల్లో మొదటి విడతగా రూ.84.58 కోట్లు జమచేసింది. కేంద్రం తరపున రూ.2 వేలు, రాష్ట్ర సర్కారు నుంచి రూ.5 వేలు చొప్పున జమ చేశారు. అయితే వివిధ కారణాలతో జిల్లాలో చాలామంది రైతులు ఆ సాయానికి దూరమయ్యారు. బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఈకేవైసీ పూర్తి కాకపోవడం కొంతమందికి రేషన్ కార్డుల్లో పేర్లు లేకపోవడం, ఆధార్ కార్డులు లేకపోవడంతో తదితర కారణాలతో అర్హులైన ప్పటికీ సాయం పొందలేకపోయారు. ఈ నేపథ్యంలో వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. అర్హులై ఉండి నగదు జమ కానివారు ఈనెల 20వ తేదీలోపు రైతు సేవా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించింది. సర్కారు ఇచ్చిన గడువు ముగిసిపోగా.. ఇప్పటివరకు 2020 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కాగా వాటిల్లో 1,841 దరఖాస్తులను పరిశీలించి 1,716 మంది రైతులు పథకానికి అర్హులుగా గుర్తించారు. 21 దరఖాస్తులను తిరస్కరించగా, 104 పెండింగ్‌లో ఉన్నాయి. ఈనెల 20వ తేదీ వరకు వచ్చిన దరఖాస్తుల ప్రకారం.. మండలాల వారీగా అర్హులైన రైతుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఈ మేరకు వీరఘట్టంలో 227, కొమరాడ 79, పాలకొండ 106, గరుగుబిల్లి 121, పాచిపెంట 91, కురుపాం 117, బలిజిపేట 280, పార్వతీపురం 113, భామిని 121, జియ్యమ్మవలస 153, సీతంపేట 24, సాలూరు 75, సీతానగరం 154, మక్కువ 69, గుమ్మలక్ష్మీపురంలో ఆరుగురు చొప్పున ఉన్నారు. వీరందరికీ అన్నదాత సుఖీ భవ మొదటి విడత నగదు మంజూరు కావాల్సి ఉంది. అయితే పెండింగ్ దరఖాస్తుల పరిశీలిం చిన తర్వాత అర్హుల సంఖ్య మరికొంత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

**అక్టోబరులో జమ** మొదటి విడత వివిధ కారణాలతో 'అన్నదాత సుఖీభవ' నగదు మంజూరు కాని వారు దరఖాస్తులు చేసుకున్నారు. వాటిన పరిశీలించిన అనంతరం 1,716 మంది అర్హులు ఉన్నట్లు గుర్తించాం. మరో 104 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అర్హులందరికీ అక్టోబరులో మొదటి విడత నగదు జమవుతుంది.

# కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో మినిస్టీరియల్ సిబ్బందితో సమీక్ష





## ప్రభుత్వ పథకాల అమలు, అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలని సూపరింటెండెంట్ ఆదేశం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, మంగళవారం ఆసుపత్రిలోని మినిస్టీరియల్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు.

**సమావేశంలో ప్రధాన అంశాలు:** ఫైళ్ళపై సమీక్ష: సూపరింటెండెంట్ ఆసుపత్రికి సంబంధించిన ప్రతి ఫైలును క్షుణ?ంగా పరిశీలించారు. వాటిని త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ పథకాల అమలు: ప్రభుత్వ పథకాల అమలు, అర్జీల పరిష్కారంలో మరింత వేగంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. నివేదికలు: ఐవీఆర్ఎస్ (%×ఎ=ూ%) ద్వారా వచ్చిన ఫీడ్ బ్యాక్ నివేదికలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సేవలు వేగంగా, నాణ్యతగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. పిజిఆర్ఎస్ (%ూ+=ూ%) ద్వారా అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. హెచ్చరిక: అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐ.వి.ఆర్.ఎస్, సదరం, ఆర్.టి.ఐ., మెడికల్ రీయంబర్స్మెంట్, కోర్ట్ కేసులు, మెడికల్ రికార్డ్ సెక్షన్ సంబంధించిన వాటిపై ప్రధానంగా దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జ్ సి.ఎస్.ఆర్.ఎం.ఓ. డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎం.ఓ.

డాక్టర్ పద్మజ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, ఆసుపత్రి ఎ.డి. మల్లేశ్వరమ్మ, ఎ.ఓ. శ్రీనివాసులు, అకౌంటెంట్ లతీఫ్ బెగ్, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కర్నూలులో 'కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్'

## వీకర్ సెక్షన్ కాలనీలో విస్తృత తనిఖీలు - శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుల చర్యలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు: నేరాల నివారణలో ప్రజల సహకారం చాలా ముఖ్యమని కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ అన్నారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నగరంలో శాంతిభద్రతలను పర్యవేక్షించేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. దీనిలో భాగంగా బుధవారం కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో డీఎస్పీ బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో కర్నూలు సబ్ డివిజన్ సీఐలు, ఎస్సైలు, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రధానాంశాలు:** తనిఖీలు: రౌడీషీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కౌన్సిలింగ్: ఈ సందర్భంగా పలువురికి కౌన్సిలింగ్ ఇచ్చి, నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజలకు సూచనలు: అనంతరం ప్రజలతో మాట్లాడిన డీఎస్పీ బాబు ప్రసాద్, అల్లర్లు, గొడవల జోలికి వెళ్లవద్దని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. సహకారం కోరిన పోలీసులు: ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన ప్రజలను కోరారు. వారి సమాచారాన్ని గోప్యంగా ఉంచి విచారణ చేపడతామని హామీ ఇచ్చారు.మాదకద్రవ్యాలపై హెచ్చరిక: గంజాయి, సారా వంటి మాదకద్రవ్యాలకు పిల్లలు అలవాటుపడితే వారి జీవితాలు నాశనమవుతాయని, కేసుల్లో చిక్కుకుని జైలు పాలవుతారని డీఎస్పీ హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో సీఐలు విక్రమసింహా, శ్రీధర్, శేషయ్య, పార్థసారథి, మహేశ్వరరెడ్డి, ఇతర ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల భద్రతకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారని, వారికి ప్రజల సహకారం అవసరమని డీఎస్పీ పేర్కొన్నారు.

# సీపీఐ 28వ మహాసభలను జయప్రదం చేయండి



ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 20 సిపిఐ 28వ మహాసభలను జయప్రదం చేయాలని ఆదోని వ్యవసాయ మార్కెట్ నందు వాల్ పోస్టర్లను సిపిఐ నాయకులు విడుదల చేశారు కల్లుబావిరాజు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 20 నుండి 25 వరకు తేదీ వరకు ఒంగోలులో పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆగస్టు 23 నుండి తేదీన వేలాది మందితో ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతున్నదని ఈ బహిరంగ సభ కు సభ అధ్యక్షులు కామ్రేడ్ సిపిఐ మాజీ ఎమ్మెల్యేలాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కె రామకృష్ణ గారు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి రాజా గారు సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ గారు తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కామ్రేడ్ గుణం నేనీ పునం నేనే సాంబశివరావు సాంబశివరావు గారు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు గారు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ గారుసిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి గారు సిపిఐ రాష్ట్ర దర్శి వర్గ సభ్యులు జి ఈశ్వరయ్య గారు పాల్గొంటున్నారు ఆదోని డివిజన్ అధ్యక్షులు కొత్తూరు రంగన్న, రైతు సంఘం ఆదోని డివిజన్ కార్యదర్శి ఎల్లప్ప, ఏఐటీయూసీ ఆధుని పట్టణ ప్రధాన కార్యదర్శి వెంకన్న, సిపిఐ బసాపురం శాఖ కార్యదర్శి కరెంటు ఈరన్న, బసాపురం భీమన్న మండగిరి సిపిఐ శేషప్ప కొత్తూరు మునిస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది

# రాజీవ్ గాంధీ దూరదృష్టితోనే నేడు ఐటీ రంగంలో భారత్ అగ్రగామి

## - కర్నూలులో రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దూరదృష్టితోనే నేడు భారతదేశం సమాచార సాంకేతిక (%×ఐటీఐఫీఐటీఐ ఎవప్రఐశీవీశీవ్రఎ%) రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉందని కర్నూలు సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష కొనియాడారు. రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ప్రసంగించారు.

**ముఖ్య అంశాలు:** ఐటీ విప్లవం: కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్స్ అందుబాటులోకి రావడానికి రాజీవ్ గాంధీ కృషి చేశారని, దేశంలో ప్రతి ఒక్కరికీ సెల్ ఫోన్లు అందుబాటులో ఉండటానికి ఆయనే కారణమని జిలాని భాష అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవం రావాలనే లక్ష్యంతో దేశానికి మొట్టమొదటి కంప్యూటర్‌ను ఆయన అందించారని గుర్తు చేశారు. యువతకు ఓటు హక్కు: 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి, దేశ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలకు ఆయన చేసిన కృషిని జిలానీ భాష వివరించారు. విద్యా, ఆర్థిక సంస్కరణలు: మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు మాట్లాడుతూ, పారిశ్రామిక రంగంలో పన్ను తగ్గింపు విధానం ద్వారా రక్షణ, విమానయాన, వాణిజ్య రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ కృషి చేశారన్నారు. 1986లో నూతన జాతీయ విద్యా విధానం (%చీవఎ చీంశీఱశీవ్రాశీశీఎఱఎ టటీటీ జుంఐఏఏశీఐఈ%) ద్వారా నవోదయ పాఠశాలలను స్థాపించి, విద్యలో గొప్ప మార్పునకు శ్రీకారం చుట్టారని సుధాకర్ బాబు తెలిపారు. ఈ పాలసీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో తోడ్పడిందని ఆయన అన్నారు. అలాగే, 1985లో ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి గ్రామీణ విద్యకు ఆయన ప్రోత్సాహం అందించారని పేర్కొన్నారు.

**నివాళులు:** సమావేశానికి ముందు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక సి-క్యాంపు సెంటర్‌లోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రీ పాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్.సి. బజారన్న, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బి. బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సి.పి రాధాకృష్ణన్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి సి.పి రాధాకృష?న్ ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కలిశారు... ఢిల్లీలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు మరియు ఎన్డీఏ ఎంపీలు రాధాకృష?న్ తో సమావేశం నిర్వహించారు..ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ నాగరాజు, సమావేశం అనంతరం రాధాకృష?న్ ను కలిశారు.. ఈ సందర్భంగా ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థి గా ఎనికైన ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు...

# మహిళల రక్షణ కోసం శక్తి యాప్



మహానంది, పల్లె వెలుగు మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ రూపొందించిందని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు, ప్రసాద్, రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ స్నేహలత పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గోపవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినిలకు ఏఎస్పి జావలి ఆదేశాల మేరకు మహిళల చట్టాలు, శక్తి యాప్,100,110, మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు.ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. అత్యవసర సమయంలో మహిళలకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ప్రతి మహిళా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, బాగా చదువుకొని, పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని,బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు న్యాయ సహాయం, వైద్య, కౌన్సిలింగ్ వంటి సేవలు కల్పించడం లీగల్ వంటి విభాగాలతో సమన్వయం చెయ్యడం జరురుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 610 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 20 : బండి ఆత్మకూరులోని ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 610 మంది విద్యార్థిని విద్యార్థులకు వైద్యాధికారులు సబిత, భవన రెడ్డిల సూచనల మేరకు బుధవారం ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ నెల 12న విద్యార్థులందరికీ మాత్రలను పంపిణీ చేయాల్సి ఉంది. వర్షాలు అధికంగా కురిసిన కారణంగా రెండు రోజుల పాటు సెలవు ప్రకటించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఆదేశాల మేరకు ఆదర్శ పాఠశాలకు సెలవులు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం నాడు విద్యార్థులందరికీ భోజనం తర్వాత మాత్రలను ఆరోగ్య సిబ్బంది మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రఫీ, ఎంఎల్‌హెచ్‌ఓ శివన్న, పబ్లిక్ హెల్త్ నర్స్ లక్ష్మీదేవి, ఏఎన్ఎం పుష్పలత, ఎమ్ ఎల్ హెచ్ పి బాలసుబ్బమ్మ, ఆశా వర్కర్లు లక్ష్మీదేవి నాగలక్ష్మి అరుణ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన చాపిరేవుల జడ్ పి హైస్కూల్ విద్యార్థి బీరం వెంకట యశ్వంత్ రెడ్డి .



పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఈనెల 18 ,19వ తేదీలలో తిరుపతిలో జరిగిన రాయలసీమ జోనల్ లెవెల్ బాక్సింగ్ పోటీల యందు చాపిరేవుల జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి బీరం వెంకట యశ్వంత్ రెడ్డి పాల్గొని అదుశ్చమైన పోరాట పటిమతో సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పిడి రవికుమార్ తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ తిరుపతిలో జరిగిన బాక్సింగ్ ఛాంపియన్ పోటీలు నిర్వహణ చారని బాక్సింగ్ ఛాంపియన్ పోటీలో గెలుపొంది చాపిరేవుల జడ్పీ హైస్కూల్ పేరు ప్రతిష్టలు బీరం వెంకట యశ్వంత్ రెడ్డి ఆకాశానికి ఎగరవేశారని తెలిపారు. బాక్సింగ్ ఛాంపియన్ పోటీలో గెలుపొందిన బీరం వెంకట యశ్వంత్ రెడ్డికి తిరుపతి ఎమ్మెల్యే మరియు తిరుపతి కలెక్టర్ చేతుల మీదుగా ద్వితీయ బహుమతి అందుకున్నాడని, త్వరలో గుంటూరు జిల్లాలో జరగబోయే రాష్ట్ర బాక్సింగ్ ఛాంపియన్షిప్ నందు పాల్గొనుటకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందరమేగా పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బాక్సింగ్ ఛాంపియన్ పోటీలలో విజేత అయినటువంటి బీరం వెంకట యశ్వంత్ రెడ్డి ని మరియు పిడి రవికుమార్ ను అభినందించడం జరిగినది.

## దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 20: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న డాక్టర్ దినేష్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో ప్రతి పౌరుడు తన వంతు పాత్ర పోషించాలని అన్నారు. దోమల నివారణ పద్ధతులు ఫ్రైడే ఫ్రైడే గురించి కూడా వైద్యాధికారి వివరించారు. దోమల వచ్చే వ్యాధులను గురించి కూడా వివరిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత ను పాటించాలని మన చుట్టూ పరిసరాలు ఉంచుకోవాలని, దోమల వలన మనకు మలేరియా చికెన్ గునియా డెంగ్యూ ఫైలేరియా మెదడువాపు లాంటి వ్యాధులు వస్తాయని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా నేను నా కుటుంబం నా సమాజ ఆరోగ్య రక్షణ కొరకు నివారణ చర్యలు క్రమం తప్పకుండా పాటిస్తానని నా ఇల్లు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతానని దోమల అభివృద్ధి చెందే ప్రదేశాలను తొలగిస్తానని ఆరోగ్యం భద్రత అనే సంకల్పంతో దోమలు లేని గ్రామంగా కృషి చేస్తానని విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి దినేష్ తో పాటు ఎంఎల్‌హెచ్‌ఓ వెంకటరమణ, సూపర్వైజర్ విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ శ్యామ్ సుందర్ శర్మ, స్టాఫ్ నర్స్ విజయశాంతి, ఆరోగ్య కార్యకర్తలు మోహన్ నాయక్ మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు



**సర్వే కు సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తప్పవు**

**జాయింట్ ఎల్పీఎం లను త్వరితగతిన పరిష్కరించాలి**

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు జాప్యం లేకుండా ప్రయోజనాలు కల్పించాలి**

**ఇళ్ళ పట్టాలకు భూమిని గుర్తించండి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను హెచ్చరించారు.బుధవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో సబ్ కలెక్టర్, ఆర్డీవో లు, తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లతో పలు రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి వచ్చే అర్జీలలో 80 నుండి 85 శాతం వరకు రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలే ఉంటాయన్నారు..ఇందులో ప్రధానంగా రీ సర్వే సమస్యలతో పాటు, సర్వేయర్ లు ఫీల్డ్ కు వెళ్లడం లేదని, చెప్పకుండా సర్వే చేస్తున్నారని, సర్వే చేసేందుకు డబ్బులు అడుగుతున్నారని సర్వేయర్లపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు..అలాగే ఐవీఆర్ఎస్ లో కూడా ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు..ఇప్పటికే 4,5 సార్లు చెప్పాము, ఇకపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.. సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు, పరిష్కారం సంత ృప్తిగా ఉందా, ఎండార్స్మెంట్ ఇస్తున్నారా లాంటి అంశాలపై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారన్నారు.. ఆర్డీఓ, కర్నూలు కార్యాలయం, సి.బెళగల్, గోనెగండ్ల, కోడుమూరు తహశీల్దార్ ల కార్యాలయాల పై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందన్నారు.. ఈ విధంగా ఎందుకు నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చింది అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు..అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆడిట్ చేసే సమయంలో ఎండార్స్మెంట్ ఇవ్వకుండా అర్జీలను క్లోజ్ చేసినట్లు గమనిస్తే, వారిపై నివేదిక పంపాలని, తదనుగుణంగా మండలాల్లో సోమవారం రోజున నిర్వహించే గ్రీవెన్స్ లో యావరేజ్ గా 2, 3 అర్జీలు వస్తాయని, వాటిని ఆన్లైన్ లో రిజిస్టర్ చేసి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వకుండా ఉంటే ఎలా అని కలెక్టర్ తహసిల్దార్ లను ప్రశ్నించారు?? వచ్చే వారం నుండి ఐ వి ఆర్ ఎస్ లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా క ృషి చేయాలన్నారు.. ఇప్పటినుండి ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమం గురించి ప్రజలకు తెలిసేలా టామ్ టామ్ వేయించాలన్నారు.. అలాగే పత్రికా ప్రకటన ద్వారా కూడా తెలియచేయాలన్నారు... ఈ సందర్భంగా అర్జీలకు ఏ విధంగా ఎండార్స్మెంట్ లు ఇచ్చారు పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ఆరోజు అర్జీలకు సంబంధించిన పిటిషన్ దారులను కూడా పిలిపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఓఆర్ అప్పీల్ లకు సంబంధించి గత రెండు నెలలో ఎన్ని అప్పీల్ లు పరిష్కరించారని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆరా తీశారు... కేవలం 4, 5 కేసులు పరిష్కరిస్తే సరిపోదని, ప్రతి శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహించుకుని, ఆర్ఓఆర్ హియరింగ్ కేసులు పరిష్కరించాలని నెలకు కనీసం 20 కేసులు పరిష్కరించకపోతే సంబంధిత అర్జీలు పిజిఆర్ఎస్ లో వస్తూనే ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.. ప్రభుత్వ మెమో లు, జీఓ లు, సర్కులర్ లు, ప్రొసీడింగ్ లు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు అన్నీ ఈటీపిఎస్ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..కోడుమూరు, మంత్రాలయం, పెద్ద కడుబూరు, సి.బెలగల్ మండలాలు చాలా వెనుకబడి ఉన్నారన్నారు.. 10 మందిని కలిపి ఒక టీం గా ఏర్పాటు చేసి ఫైల్స్ అప్లోడ్ చేయడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు.. జాయింట్ ఎల్పీఎం కు సంబంధించి పరిష్కార ప్రక్రియ నిదానంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ అంశం పై సిసిఎల్ఏ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు..ఈ ప్రక్రియ ను డ్రైవ్ మోడ్ లో చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించి గవర్నమెంట్ ల్యాండ్ ఎంత, పట్టా భూమి ఎంత, జెన్యూన్ గా ఎన్ని చేయాలి, వాటికి అప్లికేషన్స్ తీసుకున్నారా అన్న విషయాలపై కలెక్టర్ సమీక్షించారు.. చేయాల్సిన కేసులకు సంబంధించి వీఆర్వో, విలేజ్ సర్వేయర్లతో ద్వారా దరఖాస్తులను పెట్టించాలని కలెక్టర్ ఆదేశించారు. సెప్టెంబర్ ఆఖరిలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డీవోలను ఆదేశించారు.రీసర్వే పూర్తయిన గ్రామాల్లో ఇనాం నుండి పట్టాకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ ను జాగ్రత్తగా చదివి, జాగ్రత్తగా చేయాలని కలెక్టర్ తహసిల్దార్లను ఆదేశించారు. పట్టాదారు పాస్ బుక్ లు ఇచ్చే ముందు ప్రతి ఎంట్రీ చెక్ చేసుకున్న తర్వాతే పాస్ బుక్ లను ఇవ్వాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు.చెక్ లిస్ట్ ప్రకారం అన్ని ఎంట్రీ లు ఉన్నాయా లేదా అని పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి హత్య అత్యాచారం లాంటి కేసుల్లో ఉద్యోగం తో పాటు, పెన్షన్, భూమి, ఇంటి స్థలం ఇవ్వాల్సి ఉంటుందన్నారు.. ఉద్యోగాలు ఇచ్చామని, పెన్షన్లు,ఇంటి స్థలం, భూమి ఇవ్వడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని కలెక్టర్ తహసీల్దార్లు ప్రశ్నించారు.. ఈ అంశాన్ని మానవతా కోణంలో చూడాలని, ప్రతిపాదనలు పంపడంలో ఆలస్యం చేస్తే బాధితులకు నష్టం కలుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఇందుకు సంబంధించి రెండు రోజులలోపు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. అలాగే బాధితులకు ఉద్యోగం ఇచ్చిన తర్వాత కాస్ట్ వెరిఫికేషన్ అంశంలో కూడా జాప్యం



చేయకూడదని, కొన్ని శాఖల్లో కాస్ట్ వెరిఫికేషన్ పూర్తి ఐతే తప్ప ఉద్యోగం లో చేర్చుకోరని కలెక్టర్ తెలిపారు..కాబట్టి వెంటనే కాస్ట్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. 22 ఏ కేసులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు.. హౌసింగ్ ఫర్ ఆల్ కింద ఇంటి పట్టాల కొరకు ఆన్లైన్ లో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి ఆయా గ్రామాల్లోభూమిని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఇప్పటికే ఉన్న లే ఔట్ లలో ఖాళీగా ఉంటే సరిపోతుందా పరిశీలించాలన్నారు.. అదనంగా కావలసి వస్తే ప్రభుత్వ భూమి ఉంటే గుర్తించాలని, లేకపోతే ల్యాండ్ ఎక్విజిషన్ కు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను అర్హత కూడా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పత్తికొండ, కర్నూలు డివిజన్ లలో దరఖాస్తు అర్హత ఉండీ, దరఖాస్తు చేసుకొని వారికి ఆన్లైన్లో దరఖాస్తు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలను ఆదేశించారు. రెగ్యులరైజేషన్ స్కీం కింద అభ్యంతరాలు లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించాలని, ఇవి పెండింగ్లో ఉండకూడదని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్డిఓ లను ఆదేశించారు. పలు ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి ల్యాండ్ అలియనేషన్ పెండింగ్ లేకుండా భూమిని కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు.. అలాగే వివిధ ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. భూ సేకరణలో అలసత్వం వహించకూడదన్నారు. అదే విధంగా కోర్టు కేసులలో నిర్లక్ష్యం వహించకూడదని, వెంటనే స్పందించి కౌంటర్ లు వేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ఏడాది స్పెషల్ సమ్మరీ రివిజన్ కి బదులుగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉంటుందన్నారు..బదిలీలు జరిగిన నేపథ్యంలో అన్ని చోట్ల బిఎల్ఓ లను నియమించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్వో, ఏ ఈఆర్ ఓ లను ఆదేశించారు..అలాగే బి ఎల్ వో ల నియామక వివరాలను ఈఆర్ఓ నెట్లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 1200 మంది కంటే ఓటర్లు ఎక్కువగా ఉంటే కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, వాటికి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు...అలాగే పెండింగ్ లో ఉన్న ఫార్మ్స్ ను త్వరితగతిన డిస్పోస్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు..

## మలేరియా పై మహిళలకు అవగాహన సదస్సు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 20: ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా బండిఆత్మ కూరులో బుధవారం ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు మలేరియా డెంగ్యూ సీజనల్ గురించి అవగాహన కల్పించారు. వర్షాల సీజన్లో తాగే నీటిని కాచి చల్లారాక వడపోసి తాగాలని అలాగే పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరికి బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. అప్పుడే ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని అన్నారు. నిలువ ఉన్న వర్షపు నీటిలో వేస్ట్ ఆయిల్ వేయడం వలన దోమ పెట్టే గుడ్లను ప్రథమ దశలోనే అంతం చేయడం వలన దోమల అభివ ృద్ధి చెందవని అన్నారు. ఆడ ఎ నాఫిలిస్ దోమ వలన మానవులకు మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని, ఈ విషయాన్ని కనుగొన్న రోనాల్డ్ రాసిని 1897 ఆగస్టు 20న కనుగొన్న సందర్భంగా ఆరోజును గుర్తు చేసుకుంటూ ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చక్రవర్తి మహిళలకు వివరించారు.

## వినాయక్ ఘాట్ వద్ద ట్రాఫిక్ పోలీసులు జేసీబీతో సిమెంట్ దిమ్మెల పునరుద్ధరణ

**వాహనదారులకు సురక్షితమైన మార్గం కోసం ట్రాఫిక్ పోలీసులు చర్యలు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు వినాయక్ ఘాట్ వద్ద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు సిమెంట్ దిమ్మెల అమరికను మార్చారు. ఈ ప్రక్రియలో వారు జేసీబీని ఉపయోగించారు.ఈ మార్పులకు ప్రధాన కారణం వాహనదారుల రద్దీని తగ్గించడం, ప్రమాదాలను నివారించడం. కొత్తగా ఏర్పాటు చేసిన దిమ్మెలు వాహనాలు ఒక నిర్దిష్ట మార్గంలో వెళ్లేలా చూస్తాయి, దీనివల్ల ట్రాఫిక్ మరింత క్రమబద్ధంగా మారుతుంది."గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అస్తవ్యస్తంగా వాహనాలు వెళ్లడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఈ కొత్త అమరికతో ప్రజలు సురక్షితంగా ప్రయాణించగలుగుతారు" అని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ చర్యను స్థానిక ప్రజలు, వాహనదారులు స్వాగతించారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి అధికారులు తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు.

## వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులకు ఎమ్మెల్యే చరితారెడ్డి ఆదేశం

**మున్సిపల్ అధికారులతో మాధవి నగర్‌లో సమీక్షా సమావేశం**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పాణ్యం: ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పాణ్యం నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతంలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితారెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం మాధవి నగర్‌లోని తమ క్యాంపు కార్యాలయంలో ఆమె మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

**సమావేశంలో ముఖ్యాంశాలు:** సమస్యలపై చర్చ: వర్షాల వల్ల పట్టణ పరిధిలోని 16 వార్డుల్లో తలెత్తిన సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే సమీక్షించారు. త్వరితగతిన పనులు: దెబ్బతిన్న మౌలిక వసతులను వెంటనే పునరుద్ధరించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సహకారం: పనులు వేగంగా పూర్తి కావడానికి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే చరితారెడ్డి అన్నారు.

# వర్షాకాలంలో పెరిగే రోగాలు: ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణుల హెచ్చరిక

**డాక్టర్ నాగేశ్వరయ్య**

**జిఎన్ఆర్ హాస్పిటల్ అధినేత**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు: వానాకాలం వచ్చిందంటే చాలు, చాలా చోట్ల రోడ్లపై, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలిచి ఉంటుంది. ఈ నిల్వ ఉన్న నీటి వల్ల వివిధ రకాల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రధానంగా దోమలు, ఇతర క్రిముల ద్వారా ఈ రోగాలు వ్యాపిస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

**నీటి నిల్వ వల్ల వచ్చే ప్రధాన రోగాలు:** డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా: నిల్వ ఉన్న నీరు దోమలకు ఆవాసంగా మారుతుంది. ముఖ్యంగా డెంగ్యూ వ్యాప్తి చేసే ఎడిస్ దోమలు ఈ నీటిలోనే గుడ్లు పెడతాయి. అలాగే, మలేరియా వ్యాప్తి చేసే అనాఫిలస్ దోమలు కూడా ఇలాంటి ప్రాంతాల్లోనే పెరుగుతాయి. ఈ దోమలు కుట్టడం వల్ల తీవ్రమైన జ్వరాలు, కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి. టైఫాయిడ్, కలరా: వర్షపు నీరు మురుగునీటితో కలవడం వల్ల నీరు కలుషితమవుతుంది. ఈ కలుషితమైన నీటిని తాగడం వల్ల లేదా ఈ నీటితో కడిగిన ఆహారాన్ని తినడం వల్ల టైఫాయిడ్, కలరా వంటి నీటి ద్వారా వ్యాపించే రోగాలు వస్తాయి. వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, జ్వరం ఈ వ్యాధుల లక్షణాలు. లెప్టోస్పైరోసిస్: వర్షపు నీరు ఎక్కువగా నిలిచిన ప్రాంతాల్లో ఎలుకల మూత్రం, మలం కలవడం వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. దీనివల్ల తీవ్రమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కామెర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి. మురికినీటిలో నడవకుండా జాగ్రత్తపడాలని వైద్యులు సూచిస్తున్నారు.

**నివారణ చర్యలు:** ఇంట్లో, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీల్లో నిలిచే నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి. దోమల బెడద నుంచి తప్పించుకోవడానికి దోమతెరలు, దోమల నివారణ మందులు ఉపయోగించాలి.చేతులు శు భ్రంగా కడుక్కోవాలి. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి. ప్రజలు ఈ జాగ్రత్తలు పాటిస్తే వర్షాకాలంలో వచ్చే రోగాల నుంచి తమను తాము కాపాడుకోవచ్చని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఏదైనా అనారోగ్యం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని కూడా వారు కోరారు.

## నంద్యాలలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సిపిఆర్ అవగాహన కార్యక్రమం






నంద్యాల . ఆగస్ట్ 20. (పల్లె వెలుగు ):నంద్యాలలోని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సిపిఆర్ (కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెడ్ ఇంపాక్ట్ గ్లోబల్ ఆర్గనైజేషన్, యుఎస్ఎ ప్రతినిధి మణిదీప్ మువ్వల విద్యార్థులకు సిపిఆర్ ప్రాముఖ్యతను వివరంగా తెలియజేశారు. అలాగే ప్రత్యక్ష ప్రదర్శన (ప్రాక్టికల్ డెమో) ద్వారా విద్యార్థులకు సిపిఆర్ విధానం చూపించారు.విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని, అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ ఎంత ప్రాణాలను కాపాడగలదో అవగాహన పొందారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన డా. పి. సునీత (గైనకాలజిస్టు, నంద్యాల) మరియు డా. పెసల అశోక్ కుమార్ (ప్రసిద్ధ శిశు వైద్య నిపుణుడు, జబిల్లి హాస్పిటల్, నంద్యాల) కి పాఠశాల నిర్వహణ ధన్యవాదాలు తెలిపింది.

# 100 కోట్లు ఎక్కడివి

**మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సీరియస్**



ఆదోని అర్బన్ పల్లె వెలుగు ఆగస్టు 20 ఆదోనిలో రాజరాజేశ్వరి దేవాలయంలో 100 కోట్లు ఎక్కడివని ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు సీరియస్ అయ్యాడు ఆయన మాట్లాడుతూ కూటిని ప్రభుత్వం అంటే అందులో మూడు పార్టీలు ఉంటాయి అందులో బలమైన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు రాజరాజేశ్వరి దేవాలయం ఆస్తులపై రెవెన్యూ అధికారులు తనిఖీ చేస్తున్నారని అతనిలో నిజాలు తేలుతాయి అన్నారు శ్రీశైలం మంత్రాలయం ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం లాంటి దేవాలయం దేవాలయాలకు ఒక కోట్లు ఆదాయం వస్తుందని, రాజేశ్వరి టెంపుల్ అనేది చిన్న టెంపుల్ అంత ఆదాయం లేదన్నారు దేవాలయం నందు ఒక 20 నుంచి 30 మంది దాకా ఉదయం టిఫిన్ చేసే వాళ్ళని మధ్యాహ్నం భోజనం భోజనం ఉంటుందన్నారు ఒక పార్టీ నుంచి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి తమ అనుచరులకు తెలుసుకుని మాట్లాడాలని చెప్పాలని నాయుడు అన్నారు ఆదోని నుండి ప్రజానీకం అందరు కలిసి ఆదోని సంస్క ృతిని కాపాడుకుందాం అన్నారు ఆదోని డిప్యూటీ ఎమ్మార్వో బాబు మాట్లాడుతూ దేవాలయానికి సంబంధించి నాలుగుగాజులు, మంగళసూత్రం, కమ్మలు, పెద్ద మంగళసూత్రం పైది అంత కలిసి 70 కేజీలు వెండి, 20 తులాల బంగారు, 40 లక్షలు బ్యాంకులో ఉన్నట్లు డిప్యూటీ తాసిల్దార్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలు కలిసి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది

## ఆటో డ్రైవర్ల జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయండి. సిఐటియు.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణంలోని మీనాక్షి సెంటర్లోని ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ హాజరవ్వగా ఈ కార్యక్రమంలో 20 మందికి పైగా నందమూరి నగర్, వైఎస్ఆర్ నగర్, పులిమద్ది గ్రామాల ఆటో డ్రైవర్ లు పాల్గొనడం జరిగింది. అనంతరం ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు )జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో 30 వేలకు పైగా ఆటోలు ఉన్నాయని, ఈ ఆటో డ్రైవర్ల మీద ఆధారపడిన కుటుంబాలు దాదాపుగా లక్ష మందికి పైగా ఆధారపడి జీవిస్తూ ఉంటారు. ఇటువంటి వాళ్ళ జీవితం ప్రభుత్వం మరింత దిగజార్చే స్థాయికి తీసుకువస్తుంది. మహిళలకు ఉచిత బస్సు పథకం మంచిదే ఆహ్వానిస్తున్నాము. అయితే ప్రయాణికుల పైన ఆధారపడిన ఆటో డ్రైవర్ల పరిస్థితి ఏంటి? ఇప్పటికే ఆటో డ్రైవర్ల పైన పోలీసుల, ఆర్ టి ఓ అధికారుల దాడులు విపరీతంగా పెరిగిపోయి చలానాలు, జరిమానాలు వేళల్లో వేయడం ద్వారా కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇవి చాలదు అన్నట్లు ఇప్పుడు ఈ పథకం అమలు అయితే ఆటోలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వమే తీసుకువస్తుందని అన్నారు. కాబట్టి ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు గతంలో వాహన మిత్ర పథకం ద్వారా 10వేలు ఇచ్చి ప్రభుత్వం ఎంతోకొంత లబ్ధి చేకూర్చేది అది పూర్తిగా ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎత్తివేయడం జరిగింది. కాబట్టి మళ్లీ ఆ పథకాన్ని పునరుద్ధరించేలా ఆటో ఉన్న డ్రైవర్ కు కనీసం 25000 సంవత్సరానికి ఇచ్చి ఆదుకుంటే ఆటో డ్రైవర్ల కుటుంబాలు కొంత అప్పుల పాలు కాకుండా ఈఎంఐ లు కట్టుకుని సాఫీగా సాగే అవకాశం ఉందని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలపై 21వ తేదీన సిఐటియు కార్యాలయం ముందు జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశంలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల ఆదుకోవడం కోసం చేయాల్సిన పోరాటాలను భవిష్యత్ కార్యాచరణ నిర్దేశించుకుని ఆటో డ్రైవర్లను ఐక్యం చేయడం కోసం క ృషి జరుగుతుందని, రేపు జరిగే జనరల్ బాడీ సమావేశంలో ఆటో డ్రైవర్లు అంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ( ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ),ఏపీ అండ్ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ , కర్నూలు జిల్లా కార్యదర్శి ప్రభాకర్ పాల్గొంటారని తెలియజేశారు.



# పందిపాడు ఇందిరమ్మ కాలనీలో నిలిచిన వర్షపు నీరు: రోగాల భయంతో ప్రజలు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పందిపాడు ఇందిరమ్మ కాలనీ లో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పందిపాడు ఇందిరమ్మ కాలనీ అతలాకుతలమైంది. కాలనీలోని రోడ్లన్నీ జలమయమై, వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నీటి వల్ల దోమలు విపరీతంగా పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలోని ప్రధాన వీధులతో పాటు, ఇళ్ల ముందు కూడా మోకాళ్ల లోతు వరకు నీరు నిలిచిపోయింది. దీంతో ప్రజలు బయటకు వెళ్లడానికి, నిత్యావసరాలు తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.

చిన్న పిల్లలు, వృద్ధులు అంటువ్యాధుల బారిన పడతారేమోనని తల్లిదండ్రులు భయపడుతున్నారు. నిలిచిపోయిన నీటితోపాటు మురుగునీరు కూడా కలిసిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. పారిశుధ్య సిబ్బంది అటువైపు రాకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారిందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు మున్సిపల్ కమిషనర్ మరియు ప్రభుత్వ అధికారులను కోరారు. నీటిని బయటకు పంపేలా, అలాగే దోమల నివారణకు మందులు చల్లించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే ఈ ముంపు సమస్య అంటువ్యాధుల రూపంలో ప్రజల ప్రాణాలకు ముప్పు తెస్తుందని వారు హెచ్చరించారు.

ఈ సమస్యపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, తగిన చర్యలు తీసుకుంటారని కాలనీ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## వీధి కుక్కలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు ఎస్ డి పి ఐ.




**పల్లె వెలుగు నంద్యాల.** పట్టణములో వీధి కుక్కల జనాభా పెరుగుదల వలన పిల్లలు, ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని. ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎస్ డి పి ఐ) నంద్యాల జిల్లా అధ్యక్షులు మణిహారం హనీఫ్ అన్నారు. ఈ సందరరేగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట గుంపులుగా తిరిగే ఈ కుక్కలు చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలపై దాడులు చేసి భయాందోళనలు సృష్టిస్తున్నాయిని అన్నారు . ఇప్పటికే అనేక చోట్ల కుక్కల దాడులతో గాయాలపాలైన, చిన్న పిల్లల ప్రాణాలు పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి.ప్రజల ప్రాణాలను కాపాడి, సురక్షిత వాతావరణం కల్పించడం ప్రభుత్వానికి మొదటి బాధ్యత. కానీ నంద్యాల జిల్లాలో ఈ సమస్యను ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయడం ద్వారా ప్రభుత్వం ప్రజల ప్రాణలను, భద్రతను ప్రమాదంలో పడేస్తోంది అని తెలిపారు. ఎస్ డి పి ఐ నంద్యాల జిల్లా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, వెంటనే తగిన చర్యలు తీసుకుని వీధి కుక్కల సమస్యను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ , ఉపాధ్యక్షులు అబ్దుల్ కలాం, కార్యదర్శులు ఎం సుల్తాన్, టీ కరిముల్లా పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో స్మశాన సేవకులకు (కాటికపరులకు) కిట్ల పంపిణీ



**నంద్యాల . ఆగస్ట్ 20 . (పల్లె వెలుగు ):**నంద్యాల మున్సిపాలిటీ హిందూ శ్మశాన వాటిక ఇక్కడ పనిచేస్తున్నటువంటి శ్మశాన సేవకులు (కాటికాపరులకు) వాళ్ళు చేస్తున్నటువంటి సేవలకు గుర్తింపుగా రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ గౌరవ జిల్లా కలెక్టర్ రాజకుమారి సలహా మేరకు రెడ్ క్రాస్ సొసైటీ మరియు భారతీయ వైద్యుల సంఘం నంద్యాల శాఖ కలిసి ఇక్కడ పనిచేస్తున్న 11 మందికి వంట సామగ్రి, దోమతెరలు, దుప్పట్లు, ప్లాస్టిక్ బకెట్లు, ఉపయోగకరమైన ఇంకా కొన్ని వస్తువులను వీళ్లకు ఇవ్వడం జరిగింది. డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ రెండు రోజుల క్రిందట బస్టాండ్లో ఒక గుర్తు తెలియని వ్యక్తి హఠాన్ మరణం చెంది అక్కడే కుప్పకూలి చనిపోయాడు అటువంటి అతని ఆచూకీ ఏమి తెలియలేదు.ఆ అనాధ మృతదేహాన్ని స్వర్గధామం లో పనిచేస్తున్న సేవకులు స్వయంగా మోసుకుని వచ్చి ఇక్కడ అతనికి గౌరవప్రదమైన అంత్యక్రియలను చేయడం జరిగింది.ఇది వారి యొక్క మానవత సేవా దృక్పథాన్ని తెలుపుతుంది వారి సేవ నిరతికి ఎవరూ చేయని చివరి అంత్యక్రియ సేవలను ఇక్కడ మున్సిపల్ హిందూ స్మశాన వాటిక స్వర్గధామం నందు చేస్తూ ఉన్నారు.వారి అభివృద్ధికి అందరూ సహాయపడాలని కోరుతూ ఈ కార్యక్రమంలో డాక్టర్ చిత్తలూరు మధుసూదనరావు అధ్యక్షులు భారతీయ వైద్య సంఘం నంద్యాల దస్తగిరి మాజీ అధ్యక్షులు రెడ్ క్రాస్ సొసైటీ, రెడ్ క్రాస్ మాజీ ట్రెజరర్ నాగేశ్వరావు, రెడ్ క్రాస్ ఆర్గాన్ డొనేషన్ మోటివేషన్ కోఆర్డినేటర్ ఆనంద్ గురూజీ, చిత్తలూరు రామ ప్రసాదు ద్వారక వసంతు నరసింహ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## యూరియాకు బదులు నానో యూరియా వాడాలి.

### మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** రైతులు సాదారణ యూరియా బదులుగా నానో యూరియాను పై పాటుగా వాడటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గోపవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.నానో యూరియా వాడుట ద్వారా పంటకు 80 శాతం నత్రజని అందుతుందని, దీనిని పంటపై నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి పంట యొక్క అన్ని భాగాలకు ఇది సులభంగా చేకూరుతుందన్నారు. పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, నేల ఆరోగ్యం కాపాడుకోవచ్చునని, ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. రైతులు విచక్షణారహితంగా యూరియా ఎరువులు వాడరాదన్నారు. అన్నదాత సుఖీభవ గ్రీవెన్స్ ఉన్న రైతులు వెంటనే సంబంధిత రైతు సేవ కేంద్రాలలో గ్రీవెన్స్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్పీసీఐ మ్యాపింగ్ చేసుకోని రైతులు వెంటనే బ్యాంకుకు వెళ్లి చేయించుకుంటే వారికి కూడా అన్నదాత సుఖీభవ నగదు తమ ఖాతాలో జమ అవుతుందన్నారు. రైతులు తాము వేసిన పంటలను వెంటనే పంట నమోదు చేయించుకోవాలని, కౌలుకు తీసుకున్న రైతులు వెంటనే కౌలు కార్డులుతీసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటేశ్వర్లు, వీహెచ్ఏ రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల వద్ద నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్న వెలాసిటీ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి .

### ఇంటర్మీడియట్ బోర్డు సిఓఈ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ సైమన్ కి వినతి పత్రం అందజేసిన డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం, తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం.



**పల్లె వెలుగు నంద్యాల.** నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి వెలాసిటీ జూనియర్ కళాశాలను సీజ్ చేయాలని కోరుతూ ఇంటర్మీడియట్ బోర్డు సీఈవో సైమన్ కి డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్, తెలుగు రాష్ట్ర స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజ్ వినతి పత్రం అందించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి వెలాసిటీ జూనియర్ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, వెలాసిటీ జూనియర్ కళాశాలకు హాస్టల్ పర్మిషన్ లేకున్నా అనధికారికంగా హాస్టల్ నడుపుతున్నారని, వెలాసిటీ జూనియర్ కళాశాల బిల్డింగ్ కు ఎమర్జెన్సీ ఎగ్జిట్ లేదని ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే విద్యార్థులకు భారీ ఎత్తున ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉందని, వెలాసిటీ జూనియర్ కళాశాలకు గ్రౌండ్ మరియు పార్కింగ్ కూడా లేదని, కళాశాలకు ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు. అదేవిధంగా మున్సిపాలిటీ అధికారుల నుంచి శానిటేషన్ అనుమతులు లేవని, అదేవిధంగా కళాశాలలో విద్యార్థులకు వ్యాయామ ఉపాధ్యాయుడు పి ఈ టి మరియు పి ఈ డి లేరని కేవలం డబ్బే ధ్యేయంగా విద్యను వ్యాపారం చేస్తూ అధికారులకు మామూళ్ల మత్తులో ముంచుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నటు వంటి వెలసిటీ జూనియర్ కళాశాల గుర్తింపు రద్దుచేసి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విద్యార్థులకు న్యాయం చేసి విద్యా దోపిడిని అరికట్టాలని వారు అధికారులకు విన్నవించడం జరిగింది.

## ఉద్యోగుల సమస్యల పై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలి అని ప్రభుత్వానికి విన్నవిస్తూ విన్నూత్న రీతిలో రండి... టీ తాగుతూ మాట్లాడుకుందాం....

### ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రప్ప .

**పల్లె వెలుగు నంద్యాల.** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ నూతనంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనది అని, ఈరోజు స్థానిక వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయ ఆవరణలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప నిర్వహించారు. ఈ సందరరేగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగుల బకాయిలు పరిష్కరించాలని సమస్యల తోరణం తో ధర్నాలకు వెళితే ఉద్యోగులను దేశ ద్రోహుల భావించి మన రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ గారిని అరెస్టు చేసే ప్రయత్నం చేశారన్నారు. అయితే ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 35 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా చెల్లిస్తారో అర్థం కావడం లేదన్నారు. అందుకని జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసుకోవడం వలన ఇటు ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్యోగుల కల అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతుందని రాష్ట్ర అధ్యక్షులు అభిప్రాయమని నాగేంద్రప్ప పేర్కొన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సుధాకర్, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు రిజ్వానా పర్వీన్, సంఘం సిటీ అధ్యక్షులు సత్యం, కోశాధికారి వెంకట చక్రదర్, ఆంధ్ర ప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.యం. రమేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దశరథ రఘురామి రెడ్డి ఇతర ఉద్యోగులు మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



## కుప్పగల్ సర్పంచ్ నాగిరెడ్డి పెళ్లికి ఆర్థిక సాయం



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 20** ఆదోని మండల పరిధిలోని కుప్పగల్ గ్రామానికి చెందిన దాసరి గోవిందరాజులు పెళ్లికి గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. బుధవారం నాగిరెడ్డి స్వగృహంలో వరుడు గోవిందరాజులకు నగదును అందించారు. ఈ సందరరేగా నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి శుభకార్యాలు జరిగిన తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, హెచ్ కె వేణుగోపాల్, కృష?, రామకృష?,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్న ఆలయాన్ని సందర్శించిన మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఈరోజు ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన టీజీ వెంకటేష్వారికి కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష? ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్శనలో భాగంగా టీజీ వెంకటేష్ తమ సతీమణితో కలిసి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాన్ని కూడా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కౌతాళం మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందరరేగా నాయకులు, కార్యకర్తలు టీజీ వెంకటేష్వారితో పలు విషయాలపై చర్చించారు.

## అధిక వర్షాలతో నీట మునిగిన పంటలు

### ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన సిపిఎం పార్టీ జిల్లా బృందం.

### కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్, కార్య జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ



**ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 20** అస్పరి మండలం వలగొండ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను సిపిఎం పార్టీ జిల్లా బృందం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతున్న సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్ రాధాకృష? వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలో దాదాపు పది గ్రాములు పత్తి టమోటా ఉల్లి మిరప పంటలు నష్టపోవడం జరిగింది ఇప్పటికే సంబంధించిన అధికారులు తూతూ మంత్రంగా పొలాలు పరిశీలించడం జరిగింది ఇప్పటికైనా రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఎకరాకు 30,000 ఇవ్వాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేయడం జరిగింది జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లాలో అన్ని మండలాల్లో ఎక్కడైతే పంటలు దెబ్బతిన్నాయో రైతును ఆదుకోవాలని నష్ట పరిహారం ఇవ్వాలని రెవిన్యూ అధికారులు కూడా తక్షణమే మండలంలో యాటకల్లు, తంగరడోణ, తురువగల్లు,బన్నూరు,కైరుప్పల, వలగొండ,పుటకలమర్రి,ముత్తుకూరు గ్రామాలలో వర్షం వల్ల నష్టపోయిన పంటలు వేసిన రైతులు ఆదుకోవాలని వారు ప్రభుత్వ అదికారులకు డిమాండ్ చేయడం జరిగింది లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాలకృష్ణ గ్రామ శాఖ కార్యదర్శిపురుషోత్తం మాజీ సర్పంచ్ నాగరాజు భాస్కర్ భీరేష్ టిడిపి నాయకులు బి నాగరాజు కే అంజనేయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వరునికి వెండి పడిగె విరాళం..!



**పాణ్యం. ఎస్. కొత్తూరు. ఆగస్టు 20** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి భక్తులు వెండి నాగ పడిగెను బుధవారం వితరణ చేసినట్లు ఆలయ ఈవో యం. రామక్రిష? తెలిపారు. బనగానపల్లె మండలం నందవరం గ్రామానికి చెందిన కంపమల్ల వెంకట లక్ష్మమ్మ, కంపమల్ల వెంకట సుబ్బారెడ్డి వార్ల కుమారుడు కె. వరప్రసాద రెడ్డి వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా ఒక కేజీ 10 గ్రాముల వెండి నాగ పడిగెను ఆలయ అధికార సిబ్బందికి అందజేసినట్లు ఆయన తెలిపారు. దాతలకు ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, అర్చకులు రోహిత్ శర్మ, శివ స్వామి, దాత పాల్గొన్నారు.

# మలేరియా దినోత్సవం సందర్భంగా "అనోఫిలస్ "దోమ వల్లే మలేరియా వ్యాధి!

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 20:** అనోఫిలస్ అనే జాతిలోని ఆడ దోమ వల్ల మాత్రమే మనుషులకు మలేరియా వ్యాధి సోకుతుందని వైద్యాధికారులు పేర్కొంటున్నారు . మలేరియా వ్యాప్తి సాధారణంగా దోమకాటు వల్ల పెరుగుతుంది. దాని జీవిత చక్రాన్ని పూర్తి చేసుకోవడం కోసం మలేరియా పరాన్న జీవికి మనుషుల అవసరం. దోమ మనిషిని కుట్టినప్పుడు లాలాజలం వదులుతుంది. ఆ లాలాజలంలో స్ప్రోజైట్స్ ఉంటాయి అవి మనిషి శరీరంలో ప్రవేశిస్తాయి అక్కడి నుండి అవి మీరు జైట్స్ గా కాలేయము ఎర్రకణాలలో పరిమితి చెందుతాయి. ఇలా పరిణతి చెందిన మీరోజాడ్స్ వల్ల వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి అయితే అన్ని రకాల దోమలు మలేరియాను వ్యాప్తి చేయవు. ఇతర మార్గాల వల్ల కూడా ఈ వ్యాధి సోకవచ్చునన్నారు. వ్యాధిగ్రస్తుని రక్తం ఎక్కించడం వల్ల, వ్యాధిగ్రస్తునికి వాడిన సిరంజి వాడటం వల్ల కూడా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. మలేరియా లో మూడు రకాల దశలు ఉంటాయి. చల్లని జ్వరం ప్రారంభ దశలో చిహ్నం ఇది. జ్వరం యొక్క ప్రాథమిక భావన. ఈ దశలో రోగి చాలా వెచ్చగా ఉన్నట్టుండి దగ్గర దగ్గర నలభై డిగ్రీల వరకు జ్వరం కలిగి ఉంటాడు. చెమట దశలో రోగి వెచ్చదనం తగ్గుతున్నట్లు ఉండి జ్వరం 40 డిగ్రీల నుండి క్రమంగా తగ్గిపోయి రోగి శరీరం నుండి చెమట ప్రారంభమవుతుంది. రోగికి జ్వరం తగ్గి చల్లగా అయిపోతాడు. ఈ మూడు రకాల దశలు మలేరియా రకాన్ని బట్టి 24, 48 లేదా 72 గంటల వ్యవధిలో పునరావ ృతం అవుతాయి. మలేరియా పరాన్న జీవి యొక్క తదుపరి జీవిత చక్రంలో భాగంగా ఎర్ర రక్త కణాల విడుదల వలన రోగికి జ్వరం ఎక్కువ అవుతుంది. వ్యాధిగ్రస్తునికి సోకిన మలేరియా ఏ రకమో తెలుసుకొని దానికి తగ్గట్టుగా మందులు ఇవ్వాల్సి ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. ఒక రకం ప్లేస్మోడిమామ్ పనిచేసిన మందు వేరొక దానికి పనిచేయకపోవచ్చు. ఒకవేళ ఏ రకమైన తెలియనప్పుడు పలిసిపరుమ్ మలేరియా సోకిందని అనుకోవాలి. ఎందుకంటే అది అన్నిటికంటే భయంకరమైన మలేరియా కాబట్టి. డాక్టర్లు ఎప్పటికప్పుడు తమ ప్రాంతంలో మలేరియా ఏవిధంగా ఉందో పరిశీలిస్తూ ఉండాలి. కొన్నిసార్లు ఆయా ప్రాంతాలలో ప్రజానీకం మలేరియా మందులకు అలవాటు పడిపోవచ్చు. డాక్టర్లు తగు జాగ్రత్తలు తీసుకొని చికిత్సలు చేయాల్సి ఉంటుంది. ఒకప్పుడు మలేరియా కు క్లోరో క్వినైన్ మాత్రలను వాడుతూ ఉండేవారని, ఇది ఎంత మాత్రం నయం చేయకపోవడం వల్ల, ఫినాయిల్ మరియు దాని ప్రత్యామ్నాలైన క్వి నై నాక్రిన్, క్లోరోక్విన్, ప్రైమ క్వీన్ మాత్రలను వాడుతున్నారు. దీనికి సంబంధించి నివారణ మార్గాలను గురించి మాట్లాడుతూ దోమలను అదుపు చేయడం, దోమలు మనుషులను కుట్టకుండా చూసుకోవడం, దోమ కాటుకు సరైన మందులు తీసుకోవడం నివారణ మార్గాలు. గ్రామీణ ప్రాంతాలలో దోమలను అదుపు చేయడం కోసం డిడిటి క్రిమిసంహారక మందును వాడేవారు. కానీ ఇది పర్యావరణంలో ఎక్కువసేపు ఉండి కాలుష్యాన్ని పెంచి తద్వారా దీరికాలంలో కీడును కలుగ చేస్తుంది. కానీ ఈ వాదన మలేరియాకు గురికాని ధనిక దేశాలలో మాత్రమే వినిపిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా డిడిటిని వాడమని చెబుతూ ఉంది. ఎందుకంటే ప్రతి నిమిషానికి ఇద్దరు చిన్నారులు మలేరియా వల్ల మరణిస్తున్నారు. దీని ముందు డిడిటి చేసే హాని చాలా తక్కువ . వచ్చిన చిక్కల్లా కొన్ని ప్రాంతపు దోమలు ఈ డిడిటిని తట్టుకునే సామర్థ్యం పెంచుకున్నాయి. మలేరియాను మోసుకెళ్లే దోమలు తెల్లవారు తున్నప్పుడు లేదా చీకటి పడినప్పుడు వస్తాయి ఆ సమయములో దోమలను తరిమి వేసేందుకు దోమతెరలను వాడాలి. దోమలు మురుగు నీటిలో లేదా చెత్తలో గుడ్లు పెడతాయి కాబట్టి ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు వ్యాప్తి చెందకుండా ఉంటాయి. తద్వారా ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంటుందని వైద్యాధికారులు సూచిస్తున్నారు.





## సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్: పెండింగ్ కేసులను పరిష్కరించుకోవాలని పిలుపు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: న్యాయ వ్యవస్థలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించడానికి ఈ ఏడాది సెప్టెంబర్ 13న అన్ని కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి తెలిపారు. ఈ రోజు జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్‌లో పోలీసు, బ్యాంక్, భూసేకరణ, మరియు ఇతర సంబంధిత అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి పర్యవేక్షణ వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, మోటార్ యాక్సిడెంట్, సివిల్ మరియు భూ సేకరణ కేసులను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులను పరిష్కరించి, దానిని విజయవంతం చేయాలని ఆయన కోరారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని, వారి కేసులను రాజీపూర్వకంగా పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి కోరారు. అలాగే, కోర్టులలోని కేసులను పర్యవేక్షించి, ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా క ృషి చేయాలని కోర్టు మానిటరింగ్ పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మరియు నంద్యాల జిల్లాల పోలీసు అధికారులు మరియు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా జైళ్లలో న్యాయ సహాయం: ఖైదీల హక్కులపై అవగాహన కల్పించిన జడ్జి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: జిల్లాలోని ఖైదీలకు న్యాయ సహాయం అందించడంలో భాగంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఈరోజు పురుషుల కేంద్ర కారాగారాన్ని, మహిళల కారాగారాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు ప్రాంగణంలో ఉన్న ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించి, దాని ప్రాముఖ్యత గురించి ఖైదీలకు వివరించారు.జడ్జి మాట్లాడుతూ, ప్రతి జైలులో ఒక న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటీర్‌తో కూడిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ఉంటుందని తెలిపారు. న్యాయవాదులు లేని నిరుపేద ఖైదీలకు ఈ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా 70 ఏళ్లు పైబడిన వారికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి త్వరగా బెయిల్ మంజూరయ్యేలా క ృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని జడ్జి శేషాద్రి కోరారు. అలాగే, ఖైదీలకు అందించే ఆహారం, రేషన్ మరియు వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైదీలను కోర్టు వాయిదాలకు ఖచ్చితంగా హాజరుపరచాలని జైలు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబర్ 15100 ను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ న్యాయవాది శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన ముఖ్యం: జిల్లా జడ్జి



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: షెడ్యూల్డ్ కులాలు మరియు తెగల (ఎస్సీ, ఎస్టీ) హక్కులను కాపాడేందుకు ఉద్దేశించిన చట్టాలపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కర్నూలులోని ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మరియు పీసీఆర్ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి పర్యవేక్షణ వహించగా, ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా ప్రశాంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ఏసీ చీఫ్ డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ శివరామచంద్రరావు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కులను కాపాడటంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు, ప్రజా ప్రతినిధులు మరియు స్వఛరేద సంస్థలు తమ బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. లీగల్ సర్వీసెస్ యూనిట్ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సైతం పీసీఆర్ మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించడం మనందరి సామాజిక బాధ్యత అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ఇందిరా ప్రశాంతి మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాలలో కులమత భేదాలు లేకుండా కలిసిమెలిసి ఉండాలని, ఎవరినీ కులం పేరుతో దూషించకూడదని సూచించారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు వెంకటస్వామి, ఆర్. కామ్లి నాయక్, జి. హేమంత్, రోషన్న తదితరులు పాల్గొన్నారు.

## బాలుర అబ్జర్వేషన్ హోమ్‌ను సందర్శించిన జడ్జి: ఉచిత న్యాయ సహాయంపై అవగాహన



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు: నేరాల కేసులలో చిక్కుకున్న బాలలకు న్యాయ సహాయం అందించడంలో భాగంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఈరోజు కర్నూలులోని బాలుర అబ్జర్వేషన్ హోమ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్శనలో భాగంగా, కార్యాలయానికి సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించి, అక్కడ ఉన్న పిల్లలతో మాట్లాడారు.జడ్జి మాట్లాడుతూ, చట్టంతో విభేదించబడిన బాలల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు లేని బాలలకు ఉచిత న్యాయవాదిని నియమిస్తామని హామీ ఇచ్చారు. 1987 లీగల్ సర్వీసెస్ యాక్ట్ ప్రకారం బాలలు ఉచిత న్యాయ సహాయం పొందడానికి అర్హులని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, హోమ్‌లో ఉన్న ఇద్దరు పిల్లలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నగర సమగ్ర ప్రగతే లక్ష్యం

### నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య

### రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు స్థాయి సంఘం పచ్చజెండా



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగర సమగ్ర ప్రగతే లక్ష్యంగా అభివ ృద్ధి పనులకు నిధులు ఖర్చు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ బి.వై. రామయ్య అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 12 తీర్మానాలు, రూ.4 కోట్ల అభివ ృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు మునెమ్మ, షేక్ అహ్మద్, నారాయణ రెడ్డి, సాంబశివరావు, వై.వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ మంజూరు బాష, సినియర్ అసిస్టెంట్ జివిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

**ఆమోదించిన తీర్మానాలు:** 1. నగరంలో చెత్తాను సేకరించి గార్గేయపురం డంప్‌యార్డుకు తరలింపునకు మూడు నెలల పాటు 10 అద్దె ట్రాక్టర్లను తీసుకొనుటకు రూ.41.86 లక్షలు కేటాయించారు. 2. వీధి శునకాల కొరకు శివారు ప్రాంతాల్లో డాగ్ షెల్టర్ ఏర్పాటుకు, వాటి సంరక్షణకు అవసరమైన ఖర్చును చేయుటకు ఆమోదం తెలిపారు. 3. 27వ వార్డు శ్రీరామ కాలనీలో రూ.48.90 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 4. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మూడు కేటగిరీల నాన్–పబ్లిక్ హెల్త్ వర్కర్లకు రూ.3,000 ల చొప్పున వేతన పెంపు నిధులను సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం తెలిపారు. 5. 39వ వార్డు అంబేద్కర్ కాలనీ, సోనియా గాంధీ కాలనీల్లో రూ.36 లక్షలతో సిసి రహదారులు, డ్రైన్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 6. 19వ వార్డు టైపిస్ట్ కాలనీ, చంద్రశేఖర్ నగర్ నందు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయించారు. 7. 28వ వార్డు లక్ష్మిపురం నందు రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి రూ.40 లక్షలు కేటాయించారు. 8. 26వ వార్డు విఠల్ నగర్ నందు రూ.49.50 లక్షలతో సిసి రహదారి, డ్రైనేజీ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. 9. 37వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ ట్యాంకు నుండి అశోక్ కోడుమూరు రోడ్డు వరకు పైప్‌లైన్ నిర్మాణానికి రూ.48 లక్షలు కేటాయింపు. 10. ప్రధాన కూడళ్లలో ఎల్ఈడి డిస్‌ప్లేలను ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించారు. 11. నగర సరిహద్దుల్లో స్వాగత ఆర్చుల ఏర్పాటుకు రూ.30 లక్షలు కేటాయించారు. 12. 50వ వార్డు సంకల్ బాగ్ నందు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.49.95 లక్షలు కేటాయించారు.

### మొబైల్ ఫోరెన్సిక్ వాహనం ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనర్

నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, అత్యాధునిక పరికరాల తో రూపొందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని రామగుండం కమిషనరేట్ పోలీసులకు మరింత మెరుగైన సేవలందించనున్నది. ఇకపై ఎద్కైనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో ఇతర సాక్ష్యాదారాలను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాథమిక సాక్ష్యాధారాలను అందజేయడం జరుగుతుందని. రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

## సేంద్రియ ఎరువుల వాడకంపై బాచేపల్లి గ్రామంలో రైతు సదస్సు..



**ఆళ్లగడ్డ, ఆగస్టు 20 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ మండలం లోని బాచేపల్లి గ్రామంలో బుధవారం సేంద్రియ ఎరువుల వాడకంపై ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించారు. వి. ఏ .ఎల్ సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువుల ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డెవలప్మెంట్ ఆఫీసర్ ఓబయ్య మాట్లాడుతూ.. రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూసార సంరక్షణ దెబ్బతింటుందన్నారు. వీటి వాడకంపై కలిగే అనర్థాలు, సేంద్రీయ ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలను గురించి రైతులకు వివరించారు. రసాయనిక ఎరువులు మోతాదుకు మించి వాడటం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రసాయన ఎరువులు వాడడం వలన క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోయే ప్రమాదం ఉందని వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్. పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ చిన్న ఓబయ్య పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం రైతులకు సేంద్రియ ఎరువులనే వినియోగించాలని రైతులకు సూచనలు చేస్తున్నాయన్నారు. అన్ని రకాల పంటలలో అత్యధిక దిగుబడుల కోసం తమ కంపెనీ ద్వారా అన్ని రకాల ఉత్పత్తులను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు చిన్న ఓబయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఏ ఎస్ ఎం పట్నం మోహన్ కుమార్, అభివ ృద్ధి అధికారి చిన్న ఓబయ్య, సిద్ధార్థ, సేల్స్ ఆఫీసర్ రాజేష్, క్షేత్ర అధికారులు శంకర్ నాయక్, రాజేష్ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరుడికి ప్రదోషకాలంలో అభిషేకం, అర్చన, పూజలు ఆలయ అధికారులచే వేద పండితులు వైభవంగా నిర్వహించారు. బుధవారం శ్రావణ బహుళ త్రయోదశి,మహాప్రదోషం సందర్భంగా విశేష పూజలు జరిగాయి. ముందుగా వేద పండితులు రవిశంకర అవధాని, నాగేశ్వర శర్మలు వేద మంత్రాలతో పీఠార్చన, గణపతిపూజ, పుణ్యాహవాచనం,ద్రవ్యపూజల అనంతరం పంచామ ృతంతోపాటు వివిధ సుగంధ ద్రవ్యాలతో, అభిషేకాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# ఎలుకల నిర్మూలన తప్పనిసరి

## ఏవో పవన్ కుమార్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఆగస్టు 20: బండి ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో బుధవారం ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందరరేగా ఏఓ మాట్లాడుతూ రాష్ట్రీయ క ృషి వికాస్ యోజన రాఫ్టర్ 2025 26 పథకం కింద మండలానికి 72 కేజీల బ్రో మోడీ యూలిన్ మందు రైతులకు ఎలుకల నివారణ కోసం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రైతులంతా అన్ని ప్రాంతాల్లో ఒకేసారి సామూహికంగా ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన సూచించారు రైతులకు బ్రోమోడి యోలిన్ మందును 100% రాయితీతో సంబంధిత రైతు సేవా కేంద్రం ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తామని వ్యవసాయ వ్యవసాయేతర

ఖాళీ భూముల వద్ద ఎలుకల నివారణ కోసం మందులు వినియోగించాలని అన్నారు. ఎలుకల వల్ల వరి పిలక దశలో 40 నుంచి 60 శాతం మేర నష్టం కలుగుతుందని పూత దశలో అయితే ఐదు నుంచి 10% మేర నష్టం కలుగజేస్తాయని అన్నారు ఎలుకలు చాలా తెలివైన జీవి అని ఈ విత్తనాలను నారు మొక్కలను,ఆకులు, కాండాలను,పూతను, నాశనం చేస్తాయని వీటి నివారణకు సంబంధించి పొగ పెట్టే విధానం ఎలుకల సహజ శత్రువులను పెంపొందించే విధానం ఎ ర పద్ధతి లేదా రసాయన మందులు వినియోగం ద్వారా వీటిని నివారించవచ్చునని అన్నారు 96% నూకలు, రెండు శాతం నూనె, రెండు శాతం బ్రోమోడి యోలిన్ మందులు కలిపి విషపు ఎరలను తయారు చేసి పెట్టుకోవాలని అన్నారు మొదటి రోజు పొలాలు, పొలం గట్లు, పోరంబోకు భూములు,కాలువ గట్లు, రోడ్లు, బంజర్ భూములు మొదలైన వాటిలోని అన్ని బొరియలను మూసివేయాలని అన్నారు. తిరిగి బొరియలను లెక్కించి బొరియలకు బ్రో మాడి యోలిన్ (0.005%) ఎర ప్యాకెట్ ఏ 10గ్రా / బొరియలో పెట్టాలని అన్నారు. పదవరోజు అక్కడే తెరిచి ఉన్న బొరియలను గమనించి మరల విషపు ఎర్రని బొరియాలో ఉంచాలని అన్నారు. 15 రోజులు అనంతరం తిరిగి బొరియలను గమనించి బొరియల సంఖ్య మరియు నష్ట సూచిక పద్ధతుల ద్వారా ఎలుకలు నివారించుకోవాలని రైతులకు ఏవో కోరారు అనంతరం బ్రో మోడీయోలిన్ విషపు ఎర లను ఎలా తయారు చేసుకోవాలి? ఎలా ఉపయోగించాలి అని సిబ్బందికి క్షేత్ర ప్రదర్శన ద్వారా తెలిపారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది సంబంధిత గ్రామాల్లో సామూహిక ఎలుకల నివారణ పై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నంద్యాల ఆత్మ బీటీఎం ఉమామహేశ్వరి, ఉద్యాన అధికారి ధరణి, వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య, అప్సర్,హిమబిందు, అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది పలువురు రైతులు పాల్గొన్నారు.



**ఈ పంట నమోదు త్వరగా పూర్తి చేయాలి** ఖరీఫ్ 2025 బండి ఆత్మకూరు మండలం 20,000 ఎకరాలు పంటలు సాగు చేశారని రైతులు సాగు చేసిన ప్రతి సర్వే నంబర్ ల్యాండ్ పార్సల్ ఈ పంట నమోదు త్వరగా పూర్తి చేయాలని రైతు సేవ కేంద్రం సిబ్బందిని ఏవో హెచ్చరించారు.

# దొంగ హామీలను చెప్పి అధికారంలోకి వచ్చారు.

**50 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇస్తామని చెప్పి పట్టించుకోని ప్రభుత్వం.**
**ఆలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బూసినే విరుపాక్షి.**

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 20 ఈరోజు ఆలూరు మండల కేంద్రంలో ఆర్ అండ్ బి అతిథి గ ృహం నందు విలేకరుల సమావేశంలో ఆలూరు శాసనసభ్యులు బుసినే విరుపాక్షి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రతి బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ వాళ్లకు 50 సంవత్సరలు నిండిన ప్రతి ఒక్కరు పెన్షన్ ఇస్తానని చెప్పి ఇప్పటివరకు పెన్షన్ గురించి మాట్లాడడం లేదు.రాష్ట్రంలో అనవసరంగా వికలాంగులకు 40 శాతం ఉన్న వాళ్లందరికీ పెన్షన్ కట్ చేస్తున్నామని నోటీసులు ఇస్తున్నారు.నిజంగా అర్హులైన వికలాంగులకు పెన్షన్ తీసివేయడం ఈ కూటమి ప్రభుత్వానికి ఆ ఘనత దక్కుతుందన్నారు.ఎక్కడ 6000 ఇవ్వాల్సి వస్తుందో అని చెప్పి ఇప్పుడు ఉన్న ఫలంగా అర్హులైన వికలాంగులకు పెన్షన్ తీసివేయడం విడ్డూరమన్నారు. ప్రజలందరూ కూడా మీరు చేసే అన్యాయాలను అక్రమాలను చూస్తూ ఉన్నారన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చి15 నెలలు అవుతున్న కొత్త పెన్షన్ను దరఖాస్తు చేసుకోవడానికి వదలడం లేదన్నారు.నేను కూడా స్వయంగా మండల అభివ ృద్ధి అధికారులతో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని చెప్పడం జరిగింది. పెన్షన్ నోటీసు ఇచ్చిన ప్రతి ఒక్కరికి నేను మాట ఇస్తున్నానని మీరందరూ కలిసి వస్తే ఆలూరు నడిబొడ్డున వికలాంగులతో పాటు నేను కూడా ధర్నాలో కూర్చుని మీకు పెన్షన్ ఇచ్చేంతవరకు అక్కడే కూర్చుని ధర్నా చేస్తానని చెప్పడం జరిగింది.తూతూ మంత్రంగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అనవసరమైన లెక్కలు చెప్తున్నారు.మీరు ఎన్నికల్లో దొంగ హామీలు చెప్పినందుకే అధికారంలో కూర్చున్నారు,ఇప్పుడు చూస్తే వికలాంగుల పెన్షన్ తీస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను హెచ్చరిస్తున్నాను అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలి, లేనిపక్షంలో నేను ఎంత దూరం వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నానని కూటమి ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, బి.వి.ఆర్ అభిమానులు పాల్గొన్నారు.



# రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని

## ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలి.




**నేర నియంత్రనే లక్ష్యంగా అందరూ పని చేయాలి.**
**కేసులనమోదు,దర్యాప్తులో అత్యాధునిక సాంకేతికతను అప్లికేషన్ ను ఉపయోగించాలి.**
**మహిళలు/చిన్నారులపై జరిగే నేరాల నివారణకు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలి.**
**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ .**

పల్లె వెలుగు నంద్యాల. నేడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు నేర సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రనే లక్ష్యంగా పని చేయాలని, రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.ఈ సంధర్బంగా జిల్లాలోని నంద్యాల ,ఆళ్లగడ్డ ,ఆత్మకూరు, డోన్ డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో మాట్లాడుతూ వారి వారి పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులను సి సి టి ఎన్ ఎస్ ఆధారంగా జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు.కేసుల నమోదు దర్యాప్తులలో తప్పనిసరిగా ఈ సాక్ష అప్లికేషన్ ను ఉపయోగించి సాక్షదాయాలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నేర పరిశోధన మరియు న్యాయ ప్రక్రియలో ఎలక్ట్రానిక్ పరికరాలు, డిజిటల్ రికార్డులు మరియు ఆన్లైన్ డేటా వంటివి సాక్ష్యాలుగా ఉంటూ నేరస్తులకు శిక్ష పడుటలో న్యాయ వ్యవస్థను మరింత సమర్థవంతంగా, పారదర్శకం మరియు వేగవంతంగా మార్చడానికి ఉపయోగపడుతుంది. సి సి టి ఎన్ ఎస్ ఆధారంగా కేసుల పెండింగ్ కు గల కారణాలను, కేసుల దర్యాప్తులో తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సలహాలు, సూచనలు చేశారు. రానున్న వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణేష్ ఉత్సవాలలో డీజీలు వాడ రాదని సమస్యాత్మకమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైతే పాత నేరస్తులను బైండోవర్ చేయాలి. వినాయక ఉత్సవ కమిటీ వారితో మరియు పీస్ కమిటీ వారితో సమావేశం ఏర్పాటు చేసి వినాయక విగ్రహ ప్రతిష్ట నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి. మీ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల గురించిన పూర్తి సమాచారం స్టేషన్ అధికారి వద్ద ఉంచుకోవాలి.ముఖ్యమైన సమస్య ఆత్మకమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలకు కానిస్టేబుల్ను ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి.పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు వివరాలను క్షుణ?ంగా సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని అన్ని వివరాలు నమోదు చేయడం వలన కేసుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు.గ్రేవ్ కేసులు,యు ఐ కేసులు, పి టి కేసులు, మర్డర్, సైబర్ క్రైమ్, ఫోక్సో, మిస్సింగ్ కేసులు ,ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యేక ద ృష్టి ఉంచాలని,ప్రాధాన్యత గల కేసులలో ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విస్త ృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో,రోడ్డు మలుపులలో రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, జిగ్ జాగ్ డ్రమ్స్ , స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని, రోడ్డు మలుపుల వద్ద అడ్డుగా ఉన్న ముళ్లపదలను తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళల పై జరిగే నేరాల నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఇటువంటి కేసుల గురించి సిబ్బందికి బ్రీఫింగ్ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎఫ్ సి మంద జావళి ఆలోన్స్ ఐపీఎస్,స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ శ్రీనివాస రెడ్డి , డి.ఎస్.పి లు ప్రమోద్ కుమార్ , రామంజి నాయక్ ,శ్రీనివాస్ జిల్లాలోని ఇన్స్పెక్టర్లు ,సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



# అవగాహనతోనే వ్యాధులు దూరం.

## వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి.




మహానంది, పల్లె వెలుగు దోమల వ్యాప్తిని అరికట్టడానికి పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహనతోనే వ్యాధులు దూరం అవుతాయని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ దోమల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దోమల నియంత్రణ చర్యలు పకడ్బందీగా చేపట్టి వారి ఆరోగ్య శ్రేయస్సుపై ద ృష్టి సారించాలని ప్రతిజ్ఞ చేశారు. వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ..దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ, ఫైలేరియా మొదలగు వ్యాధులు, అవి సోకడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, డ్రైడే పాటించాలని తద్వారా ఇలాంటి వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మినుము, కంది పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు




దొర్నిపాడు ఆగస్టు 20 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలం లోని రామ చంద్రాపురం గ్రామం నందు రైతులు సాగుచేసిన మినుము కంది పంటలను బుధవారం వ్యవసాయ శాస్త్రవేత్తలు రవి ప్రకాష్ రెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్ బ్రీడింగ్ శాస్త్రవేత్త కే, వెంకట రమణమ్మ ప్రిన్సిపల్ సైంటిస్ట్ పెథాలజీ వారు, మినుము కంది ప్రతి పంటలను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారిని ప్రమీల తెలిపారు,ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వర్షాలు ఎక్కువ అయినప్పుడు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను గురించి వివరించడం జరిగింది. సాగుచేసిన మినుము కంది పంటలపైఅన్నభేది 10 గ్రాములు లీటర్ కి అలాగేమూడు19లను పిచికారి చేసుకోవాలని సూచించారు,బరువు నేలలో విత్తిన పత్తి అధిక వర్షాలకు గురిఅయితే వెంటనే నీటిని కాలువల ద్వారా బయటకు తీసి వీలైనంత త్వరగా సేద్యం చేసి భూమి ఆరేటట్లు చేసుకోవాలి, ఎకరానికి 30 కిలోల యూరియా ప్లస్ 15 కిలోల మీరే టాప్ పొటాష్ ఎరువులను అదనంగా వాడుకోవాలి అన్నారు ఎకరానికి నాలుగు టన్నుల సేంద్రియ ఎరువులను వేయాలని తెలిపారు.సంకర రకాలకు4 8 నుంచి 60 కిలోల నత్రజని 24 కిలోల భాస్వరం 24 కిలోల పొటాష్ వంటి ఎరువులను వేయాలన్నారు శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో పొలంపిస్తుంది కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో రైతులు ,వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# నీటి కుంటలో పడి ఆరుగురు చిన్నారుల మృతి పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మ ృతి చెందిన ఘటన పై ఎంపీ బస్తిపాటి నాగరాజు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు...వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఆయన, ఫోన్ ద్వారా ఘటన కు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు.. ఇలాంటి సంఘటనలు పునారావ ృతం కాకుండా తగు చర్యలు చెప్పట్టాలని ఆదేశించారు... స్కూల్ ముగిసిన అనంతరం నీటి కుంటలో ఈత కొట్టెందుకు వెళ్లి ఐదవ తరగతి చదువుతున్న ఆరుగురు చిన్నారులు మ ృతి చెందడం బాధాకరమన్నారు... మ ృతులు శశి కుమార్, కిన్నర సాయి, సాయి కిరణ్, భీమా, వీరేంద్ర, మహబూబ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాన్న ఎంపీ, మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు...

# పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా అధికారులు పనిచేయాలి.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

## ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యం, జీ.యంలతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి టి.జి భరత్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా క్షేత్ర స్థాయిలో అధికారులు నిత్యం పర్యవేక్షించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యంలు, జీ.యంలతో మంత్రి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో గత ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. బాపట్ల, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, క్రిష?, ఎన్టీఆర్, పల్నాడు, నెల్లూరు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదన్నారు. ప్రతి కంపెనీ ప్రతినిధులతో నిరంతరం మాట్లాడి గ్రౌండ్ అయ్యేవిధంగా పనిచేయాలన్నారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో తప్పనిసరిగా డి.ఐ.పి.సి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే తమ ద ృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ల్యాండ్ కేటాయించి ఇంకా మొదలుపెట్టని ప్రాజెక్టులపై ఒకటికి రెండు సార్లు మాట్లాడాలన్నారు. అప్పటికీ ప్రాజెక్టు విషయంలో కదలిక లేకపోతే ల్యాండ్ క్యాన్సిల్ చేయాలని చెప్పారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు.



# వచ్చే వారం నుండి "పల్లెకు పోదాం" వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

## గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం "పల్లెకు పోదాం" 80 మంది స్పెషల్స్ ఆఫీసర్ల నియామకం
## గ్రామాలను బాగు చేయాలన్న సత్సంకల్పంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి
## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారం నుండి "పల్లెకు పోదాం"వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, గ్రామాలను బాగు చేయాలన్న సత్సంకల్పంతో అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహణపై 80 మంది పల్లెకు పోదాం స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలలో ఒకసారి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఇందుకోసం 80 మంది జిల్లా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ పేర్కొన్నారు. ముందు రోజు రాత్రి మాత్రమే ఏ గ్రామానికి వెళ్లాలి అనే సమాచారాన్ని అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.. ఉదయం 8:30 కు గ్రామానికి చేరుకొని ఆ గ్రామానికి సంబంధించిన పాఠశాలలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.. పల్లెకు పోదాం కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయి, అర్హులు ఎవరైనా మిస్ అవుతున్నారా, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు హాస్పిటల్, హాస్టల్ తదితర ప్రభుత్వ సంస్థలు ఎలా పనిచేస్తున్నాయి, తాగునీరు పరీక్షిస్తున్నారా, సక్రమంగా సరఫరా అవుతోందా, ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇళ్ళ నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి, రోడ్లు సదుపాయం, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, పారిశుధ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయి తదితర అన్ని అంశాలు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఆ మేరకు అన్ని శాఖలకు సంబంధించి చెక్ లిస్ట్ లాగా ప్రొఫార్మాలు తయారు చేశామని, ఆయా గ్రామాల్లో ఉన్న సమగ్రమైన పరిస్థితులన్నీ ఆ ప్రొఫార్మాలో పొందుపరచాల్సి ఉంటుందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రొఫార్మా లను సాఫ్ట్వేర్ లో రూపొందించామని, గ్రామాలను విజిట్ చేసిన తర్వాత ఇందులో వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. తదుపరి ఈ సమస్యలను పరిశీలించి ఆయా శాఖల ద్వారా తగిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు ప్రతి నెలా 80 గ్రామాల చొప్పున ఆరు నెలలకు జిల్లాలోని అన్ని గ్రామాలను విజిట్ చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించామని కలెక్టర్ తెలిపారు.. పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్ తయారవుతుందని, ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు ఎంపీడీవోలు తమ తమ టీములతో స్పెషల్ ఆఫీసర్ వెంట వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా గ్రామాలకు మంచి చేయాలన్న సంకల్పంతో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, జెడ్పి సిఈఓ నాసర రెడ్డి , డి టి సి శాంత కుమారి , పిడి హౌసింగ్ చిరంజీవి, , డి పి ఓ భాస్కర్, ఎస్ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ నాగేశ్వరరావు, ఎస్ ఈ పి ఆర్ మద్దన్న,సి పి ఓ,జె డి అగ్రికల్చర్,8 తదితరులు పాల్గొన్నారు.





# కోసిగి మండలంలో 700 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

## రైతు సేవ కేంద్రాల ద్వారా 700 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ
## ఎరువుల దుకాణాల ద్వారా 1000 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ
## కోసిగి మండల వ్యవసాయ అధికారి : ఎం.వరప్రసాద్



**కోసిగి:** ఇప్పటివరకు కోసిగి మండలంలో ఉన్న రైతు సేవ కేంద్రాల ద్వారా 700 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు పంపిణీ చేసినట్లు అలాగే ఎరువుల దుకాణాల ద్వారా 1000 మెట్రిక్ టన్నుల యూరియా మొత్తం 1700 మెట్రిక్ టన్నుల యూరియాను కోసిగి మండలంలో రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఎం. వరప్రసాద్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని దుద్ది, కందుకూరు, సాతనూరు, అగసనూరు, కామన్ దొడ్డి, మూగలదొడ్డి దేవరబెట్ట , కొలమానపేట , పల్లెపాడు, జంపాపురం, జుమ్మాలదిన్నె రైతులకు మండల కేంద్రంలోని దుద్ది రైతు సేవా కేంద్రం మరియు కోసిగి రైతు సేవా కేంద్రం ద్వారా బుధవారం 75.6 మెట్రిక్ టన్నుల యూరియ మరియు 22 టన్నుల డి. ఏ. పి పంపిణీ చెయ్యటం జరిగిందని ఇప్పటిదాకా రైతు సేవా కేంద్రాలద్వారా 700 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చెయ్యటం జరిగిందని కోసిగి మండల వ్యవసాయ అధికారి ఎం. వరప్రసాద్ ప్రకటనలో తెలిపారు . వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర?యించిన ధరకే రైతుసేవాకేంద్రాలాద్వారా యూరియా మరియు డి. ఏ. పి రైతులకు అందుబాటులో తేవటం జరిగిందని అయితే యూరియా అవసారికి మించి వాడటం వలన నేల నిస్సారమవ్వటమే కాకుండా పైరు శాఖీయ దశ ఎక్కువయ్యి రసం పీల్చే పురుగుల ఉద ృతి పెరుగుతుందని . నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువుల సమతుల్యత పాటించినప్పుడే మంచి దిగుబడులు సాధించవచ్చని పంట 60 రోజుల దశలో పోటాష్ వాడటం వల్ల రోగ నిరోధక శక్తి పెరగటమే కాకుండా మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే రైతులు నానో యూరియా వినియోగం పై ద్రుష్టి సారించాలని నానో యూరియా వినియోగం వలన మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.ఎరువుల పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న హుండీ ఆదాయం రూ.4 కోట్ల 51 లక్షల 62 వేల 522 రూపాయల నగదు



**పల్లె వెలుగు శ్రీశైలం....** నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయంలో నీ ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి,అమ్మ వార్ల ఉభయ ఆలయాలు,పరివార దేవాలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో పకడ్బందీగా ఈ లెక్కింపు నిర్వహించగా ఇందులో ఆలయాల హుండీ ద్వారా 4 కోట్ల 51 లక్షల 62 వేల 522 రూపాయల నగదు శ్రీశైలం మల్లన్న దేవస్థానానికి రాబడిగా లభించిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఆదాయాన్ని గత 27 రోజులులో శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు నగదును కానుకల రూపంలో సమర్పించినట్టు ఆలయ ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు.ఈహుండి లెక్కింపులో నగదుతో పాటు బంగారం 164 గ్రాముల 500 మిల్లి గ్రాములు తో పాటు వెండి 5 కేజీల 840 గ్రాములు లభించింది ఈ హుండీ లెక్కింపులో వివిధ విదేశీ కరెన్సీ ఈ లెక్కింపులో లభించాయని ఆలయ ఈవో శ్రీనివాసరావు తెలిపారు పటిష్టమైన నిఘా నేత్రాల మధ్య దేవస్థానం ఈవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరగగా లెక్కింపులో దేవస్థానం అన్ని విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు....



# దోమల నివారణతోనే రోగాలు దూరం.



**రుద్రవరం. పల్లె వెలుగు:** దోమల నివారణతోనే రోగాలు దూరం చేయవచ్చు అని డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. బుధవారం నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ మురికి నీరు ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్ వేస్ట్ ఆయిల్ చల్లాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. దోమలు వ ృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఇంటిలో నీటి నిల్వలను వారానికి ఒకసారైనా ఖాళీ చేసి ఆరబెట్టాలన్నారు. కుళాయిల దగ్గర నీటి నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. దోమ కాటు గురికాకుండా దోమతెరలు వాడాలన్నారు. ఇలా దోమల నివారణ చర్యలు చేపట్టడం వల్ల రోగాలు రాకుండా చూసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో ఈవో నాగప్రసాద్. హెల్త్ అసిస్టెంట్ భాష, పారామెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వివాహిత మ ృతి.



**రుద్రవరం.పల్లె వెలుగు :** మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన లక్ష్మీ(37) అనే వివాహిత చికిత్స పొందుతూ కోలుకోలేక మ ృతి చెందినట్లు ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆలమూరు గ్రామానికి చెందిన లక్ష్మీ మద్యానికి బానిసై మద్యం మానలేక జీవితంపై విరక్తి చెంది ఈనెల 19వ తేదీన వాజ్ మాల్ అనే మందును తాగిందన్నారు. దీంతో ఆమెను కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు. అక్కడ కోలుకోలేక మ ృతి చెందింది అన్నారు. మ ృతురాలకు భర్త సుబ్బ నరసయ్య ఇద్దరు సంతానము ఉన్నారన్నారు. ఆమె తమ్ముడు వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.


# కౌతాళం మండలంలో రద్దు చేసిన వికలాంగుల పింఛను తిరిగి ఇవ్వాలి.



మంచానికి పరిమితమైన, రెండు కళ్ళు లేకపోయినా, కాళ్ల, చేతులు లేకపోయినా, అవయాలు ఏమి పని చేయకపోయినా పింఛన్లు రద్దు చేయడం అన్యాయం అని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య అన్నారు. మండలంలో 129 మందికి పింఛన్లు తీసేయడం చాలా దుర్గా దుర్మార్గమైన పని అని కూటమి ప్రభుత్వం అంగ వీకలా ల వాళ్లపై కోపం చూపించడం సరైనది కాదని ఆయన అన్నారు. వీళ్లకు వికలాంగుల శాతము 100, 90% శాతం ఉన్న పింఛన్లు కూడా తీసి వేసినారు .వీళ్లకు 20 సంవత్సరాలు నుంచి 75 రూపాయలు పింఛన్లు తీసుకున్నటువంటి వికలాంగుల పింఛన్ సైతం తీసివేయడం చాలా దుర్మార్గమైన సంఘటనని ఆయన అన్నారు. వీళ్ళ జీవనాధారం పింఛను మీదే ఆధారం, పుట్టుకతోనే వికలాంగులకు అయినా కూటమి ప్రభుత్వం వీళ్లపై కక్ష కట్టి పింఛన్లు రద్దు చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. తీసివేసిన వాళ్ల పింఛన్లను తిరిగి ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులందర్నీ పోగుచేసి రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయవలసి వస్తుందని కే మల్లయ్య హెచ్చరించినారు.

# విద్యార్థులును దాడి చేసిన పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరా, సాయిరాంరెడ్డిలను సస్పెండ్ చేయాలని ఇంటర్ బోర్డు కమిషనర్ డాక్టర్ కృతికా శుక్లా ఐఏఎస్ కు పిడియస్ యు నాయకులు వినతి

**కడప ఇన్చార్జ్ ఆగస్టు 20 పల్లె వెలుగు** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా, లెక్చరర్ సాయిరాం రెడ్డిల సహాయంతో విద్యార్థులును దాడి చేశారని సస్పెండ్ చేయాలని బుధవారం తాడేపల్లిలో ఇంటర్ బోర్డు కమిషనర్ డాక్టర్ కృతికా శుక్లా ఐఏఎస్ కు పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న, పిడియస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఐ.రాజేష్ (విజయవాడ) వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండ్లిమర్రి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులును ప్రార్థన సమయానికి రెండు నిమిషాలు హాజరు కాలేదుని సాకుతో లెక్చరర్ సాయిరాం రెడ్డి సహాయంతో ప్రిన్సిపల్ ఇందిరా విద్యార్థులను తమ ఛాంబర్ లోకి పిలిపించుకొని ఇష్టానుసారంగా అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడి చేయడం జరిగిందిని, మానవ హక్కుల ఉలంగనే ఈ వ్యవహారం మొత్తం వీడియో కూడా వైరల్ అయి 17రోజులు కావస్తున్నా,విచారణ కానీ చర్యలు తీసుకోలేదని,ఇలాంటి ఘటనలు జరగకుండా పెండ్లిమర్రి ప్రిన్సిపాల్ ఇందిరా మరియు లెక్చరర్ సాయిరామ్ రెడ్డిని సస్పెండ్ చేయాలని ఇంటర్ కళాశాల ఆర్జెడి సురేష్ బాబుకు ఫిర్యాదు చేసిన ఆ ప్రిన్సిపాల్ ఇందిరాకే వత్తాసు పలుకుతున్నారన్నారని వాపోయారు.అక్కడే ఉన్న ఇంటర్ కళాశాల ఆర్జెడి సురేష్ బాబును పిలిచి,ఈ వ్యవహారం అంతా పూర్తి ఆధారాలతో సహా వివరాలతో విచారణ జరిపి తమ ద ృష్టికి త్వరగా తీసుకురావాలని, ఆదేశించారు.ఏది ఏమైనా విద్యార్థులను ఇలా దాడి చేయడం సరైనది కాదని ఇంటర్ బోర్డు కమిషనర్ డాక్టర్ క ృతికా శుక్లా ఐఏఎస్ ఆక్షేపించారు .





# అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం.



**రుద్రవరం. పల్లె వెలుగు :** మండల కేంద్రం రుద్రవరం సమీపంలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేశాయి. బుధవారం రుద్రవరం గ్రామానికి చెందిన రైతు మాదం చంద్రా రాయుడు (బన్నీ) మాట్లాడుతూ తాను సాగుచేసిన మొక్కజొన్న పంటను అడవి పందులు దాడి చేశాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు రెండు ఎకరాల్లో పైగా మొక్కజొన్న పంటను వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసి తీర పంట చేతికందే సమయంలో అడవి పందులు దాడి చేసి దాదాపు అర ఎకరంలో మొక్కజొన్నను ధ్వంసం చేశాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు స్పందించి నష్టపోయిన పంటకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతు కోరారు.



# మదర్సాలలో విద్యా వాలంటీర్లను నియమించాలంటూ మంత్రి ఫరూక్ కు వినతి పత్రం.




నంద్యాల పట్టణంలో స్థానిక టిడిపి కార్యాలయం నందు మదర్సాలలో విద్యా వాలంటీర్లను నియమించి "చంద్రన్న మదరస నవీన విద్యావిధానం" అమలు చేయులని మైనారిటి మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ కి మదర్సా అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం ఇవ్వడమైనది. ఈ సమస్యపై మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంచి యూనిమ్ ప్రెసిడెంట్ ఎస్ఎండి ఆరిఫ్, మదర్సా అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ బాను, కార్యదర్శి, రిహానా పర్వీన్ , ఖాజా, సెక్రటరీ కౌసర్ , శంశాద్ , మైమునా, మొమిన్, ముంతాజ్ మరియు 60 మంది నాజీమ్స్ మరియు విద్యా వాలంటర్లు పాల్గన్నారు.



# చిగలి గ్రామంలో విషాదం

## నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి

**దిగ్బంతి వ్యక్తం చేసిన మంత్రి టీజీ భరత్.**

**విద్యార్థుల మృతి విషాదకరం వీరభద్ర గౌడ్.**

ఆదోని పల్లె వెలుగు ఆగస్టు 20 ఆస్పరి మండల పరిధిలోని చిగళి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం సాయంత్రం నీటి కుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు. మృతిచెందిన వారంతా స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు. ఈత కోసం వెళ్ళిన విద్యార్థులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృత్యువాత పడ్డారు.దీంతో కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల మేరకు చిగళి గ్రామంలోనే ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు స్కూల్ విడిచిన తర్వాత ఎవరి ఇల్లకు వాళ్ళు వెళ్ళిపోయారు. ఇంటిలో స్కూల్ బ్యాగులు పెట్టిన అనంతరం గ్రామ శివారులోనే హైస్కూల్ బిల్డింగ్ నిర్మాణపు పనులు జరుగుతున్న సమీపంలోని నీటి కుంటలో సరదాగా ఈత కొట్టడానికి శశి కుమార్, కిన్నెర సాయి, భీమా, సాయి కిరణ్, వీరేంద్ర, మహబాబు, దుర్గాప్రసాద్ మొత్తం ఏడుగురు విద్యార్థులు వెళ్లారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కుంటలోకి భారీగా వర్షం నీరు చేరడంతో కుంటలో ఈతకు దిగిన ఆరుగురు విద్యార్థులు శశి కుమార్, కిన్నెర సాయి, భీమా, సాయి కిరణ్, వీరేంద్ర, మహబాబు నీటి కుంటలో మునిగిపోయారు. గమనించిన మరో విద్యార్థి దుర్గాప్రసాద్ సమీపంలోని గ్రామంలోకి చేరుకుని జరిగిన విషయాన్ని గ్రామస్తులకు సమాచారాన్ని తెలియజేశాడు. గ్రామస్తులు వచ్చి నీటి కుంటలో చిక్కుకుపోయిన ఆరుగురు విద్యార్థుల మృతదేహాలను వెలికి తీశారు. దీంతో గ్రామంలోనూ తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న సీఐ గంగాధర్ పోలీసు సిబ్బందితో గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విచారణ చేపట్టారు. అలాగే పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, తాసిల్దార్ రామేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో గీతావాణి లు చిగళి గ్రామాన్ని సందర్శించి ప్రమాదం జరిగిన ఘటన వివరాలను అధికారులు, గ్రామస్తులను, విద్యార్థుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నీటి కుంటలో పడి మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులను గడపగడపకు వెళ్లి ఓదార్చారు. హైస్కూల్ నిర్మాణపు పనులు జరుగుతున్న కొండ సమీపంలో అక్రమంగా గరుసును తోలడంతో పెద్ద గుంత ఏర్పడి ఈ రోజు ఆరుగురు విద్యార్థుల మృతికి కారణమైందని గ్రామస్తులు వాపోతున్నారు.

**దిగ్బంతి వ్యక్తం చేసిన మంత్రి టీజీ భరత్** ఆస్పరి మండలం, చిగిలి గ్రామంలో విద్యార్థులు మృతి చెందిన ఘటనపై మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆరుగురు విద్యార్థులు మృతి చెందడం ఎంతో కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జరిగిన ఘటనపై జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**విద్యార్థుల మృతి విషాదకరం : వీరభద్ర గౌడ్** చిగళి గ్రామంలో ఈతకు వెళ్లి ఆరుగురు విద్యార్థులు మృత్యువాత పడటం విషాదకరమని వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ పేర్కొన్నారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉజ్వల భవిష్యత్తు పొందాల్సిన విద్యార్థులు ఇలా ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరం అన్నారు. మండల అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.



**50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలి : ఎమ్మెల్యే విరుపాక్షి** చిగళి గ్రామంలో ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డ విద్యార్థుల మృతుల కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సాయంత్రం గ్రామాన్ని సందర్శించి విద్యార్థుల మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. జరిగిన ఘటనపై గ్రామస్తులతో మాట్లాడారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి

## భవన స్థలమును పరిశీలించిన దళిత నేతలు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 20 ఎమ్మిగనూరు పట్టణంలో దళితులకు ఉపయోగపడేలా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనం కొరకు ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అంబేద్కర్ భవన్ నిర్మాణమునకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మాత్యులునారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని టిడిపి నాయకులు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ "కదిరికోట ఆదెన్న" పేర్కొన్నారు. బుధవారం దళిత సంఘాల నేతలతో కలిసి ప్రభుత్వం అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ... డా.బి.ఆర్. అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు సాంఘిక సంక్షేమ శాఖ,%+టా వీ.నా.చీశీ:35 ూఔా (దీబ౧% -1) డిపార్ట్ మెంట్ తేది:4-6-2013 మేరకు నిధులు కేటాయించేలా ప్రతిపాదనలు పంపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్. జవహర్ కి తేది:12-6-2025 న అంబేద్కర్ భవన సాధన కమిటీ సభ్యులు విన్నవించడంతో ఎస్సీ కమిషన్ చైర్మన్ వారు రాజశ్రీ జిల్లా కలెక్టర్ కర్నూలు వారికి తక్షణమే చర్యలు తీసుకుని భవన నిర్మాణమునకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని %=ఎ.చీశీ./రాజ/+=జుఔ/జ% - 2863750/2025, తేది:12-6-2025 ఉత్తర్వులు పంపారని తెలిపారు. ఎస్సీ కమిషన్ జిల్లా కలెక్టర్ కు పంపిన ఉత్తర్వులు కాపీని దళిత సంఘాల నేతలు సమక్షంలో పాత్రికేయులకు చూపించారు. స్థలం ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ల పేరిట కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు నిధులను నిలుపుదల చేసిన ఘనత వై.యస్. జగన్ కే దక్కిందని మండిపడ్డారు. వైసిపి హాయంలో ఐదేళ్లుగా ఏ ఒక్కరు కూడా అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేయలేదని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జి. ఆనంద్ చైతన్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజాహళ్ళి మహాదేవ్ మాదిగ, కెవిపిఎస్- వృత్తి చర్మకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల అంతోని, బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు రుద్రాక్షల పెద్దయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు నాయకులు మాల ఉసేని, మాల సత్య, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరె కంటి భాస్కర్, ఎరుకల హక్కుల పోరాట సమితి ఎమ్మిగనూరు నియోజకవర్గ నాయకులు ఎరుకల శివ సూర్యనారాయణ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజా ఆర్ట్స్ ఉసేని, కనకవీడు రాజు, కూలూరు ఇస్సాకు, పొనకలదిన్నె లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



# గొనెగండ్లలో "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ'



ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఆగస్టు 20 ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "బాబు ష్యూరిటీ %--% మోసం గ్యారంటీ" ప్రచార కార్యక్రమం గొనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం రూపంలో ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తుల నుండి లభించిన అదుతేమైన స్పందనతో ఈ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గొనెగండ్ల మండల పార్టీ అధ్యక్షులు కె.వి.కృష? రెడ్డి అధ్యక్షతన, గంజహళ్లి గ్రామ సర్పంచ్ రాముడు , జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి టి.కె. ఇమ్రాన్ భాష ఆధ్వర్యంలో నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పాల్గొన్నారు. వారు ఇంటింటికి వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి, కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజావ్యతిరేక నిర?యాలను వివరిస్తూ చైతన్యం కలిగించారు. ముఖ్యంగా ప్రజల సంక్షేమానికి సంబంధించిన పింఛన్ల కోతలు, అమ్మఒడి, వసతి దీవెన, విద్యా దీవెన వంటి పథకాలపై అడ్డంకులు, విద్యార్థులపై భారం మోపిన నిర?యాలు, ఉపాధి హామీ పనుల తగ్గింపు, గృహహక్కుల రద్దు వంటి అంశాలను ప్రస్తావించారు. "ప్రజలకు మేలు చేసే ఏ సంక్షేమ పథకం ఈ కూటమి పాలనలో ముందుకు సాగడం లేదు. ఇచ్చిన హామీలు అన్నీ వంచనలుగానే మారాయి" అని కార్యకర్తలు ప్రజలకు వివరించారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలకు పూర్తి హామీ ఉండేది. ప్రతి కుటుంబానికి నేరుగా లబ్ధి చేకూరేది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ, ఇచ్చిన హామీలను విస్మరిస్తోంది. బాబు పాలనలో మోసం తప్ప మరేమీ లేదని మళ్లీ మళ్లీ నిరూపితమవుతోంది. అందుకే ఈ 'బాబు ష్యూరిటీ %--% మోసం గ్యారంటీ' ప్రచారం ద్వారా ప్రజల్లో మళ్లీ స్పష్టత తీసుకువస్తున్నాం" అని పేర్కొన్నారు.బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ%ూా% జగన్ గ్యారంటీ సంక్షేమ హామీ" అనే నినాదాలు మారుమ్రోగాయి. ఈ నినాదాలకు గ్రామస్థులు విశేషంగా స్పందించారు. గంజహళ్లి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం, కార్యకర్తలతో కలసి నినాదాలు గట్టిగా పలకడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజలు తమ సమస్యలను కూడా ఈ సందరరేగా పార్టీ నాయకులతో పంచుకున్నారు. పెన్షన్లు తగ్గించడం వల్ల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, విద్యా పథకాల నిలిపివేత వల్ల విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపే పరిస్థితులు వస్తున్నాయని వారు వాపోయారు. ఈ సమస్యలను జాగ్రత్తగా విన్న నాయకులు, "ప్రజల పక్షాన ఎప్పటికీ నిలబడి పోరాడేది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే. వైఎస్ జగన్ హయాంలో లాగా మళ్లీ సంక్షేమ పాలన రావడం ఖాయం" అని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలకు మరింత ఉత్సాహం నింపుతూ, ఈ కార్యక్రమాన్ని గ్రామం నుంచి గ్రామానికి, ఇంటి నుంచి ఇంటికి విస్తరించి ప్రజల్లో స్పష్టత రాబట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బందెనవాజ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రహ్లాద్, నరసన్న, నాగేశ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం డ్యాం కు భారీగా పెరుగుతున్న వరద

## 10 గేట్లను 18 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్న అధికారులు



పల్లె వెలుగు శ్రీశైలం... నంద్యాల జిల్లా శ్రీశైలం డ్యామ్ కు భారీవరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టు 10 గేటు ను 18 అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్ నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు డ్యామ్ అధికారులు. ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయానికి వరద నీరు వచ్చి చేరుతుంది. దీనితో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. ఎగువన ఉన్న జూరాల ప్రాజెక్టు నుంచి 3,32,792 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతుంది, అలాగే సుంకేసుల నుంచి 1,39,100 క్యూసెక్కులు, హంద్రీనీవా నుంచి 1,125 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. మొత్తంగా ఇన్ ఫ్లో 4,78,032 క్యూసెక్కులు గా కొనసాగుతుంది. దీంతో ప్రాజెక్టు 10 రేడియల్ క్రస్ట్ గేట్లను 18 అడుగుల మేర ఎత్తి నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. శ్రీశైలం ప్రాజెక్టు గరిష్ట స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 881.60 అడుగులకు చేరుకుంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 215.8070 టి.ఎం.సి. లు కాగా ప్రస్తుతం 197.9120 టి.ఎం.సి లు గా ఉంది. ప్రాజెక్ట్ కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారు. ప్రాజెక్టు నుంచి 5,50,804 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు అధికారులు...

## వర్షాలకు దెబ్బతిన్న ఉల్లి పంటలను పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి



సి బెళగల్ పల్లెవెలుగు ఆగస్టు 20 సి బెళగల్ మండలంలోని ముడుమాల పోలకల్ మరియు కొత్తకోట గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న ఉల్లి పంటలను రైతులతో కలసి పరిశీలించిన ఉద్యాన శాఖ అధికారి మదన్మోహన్ ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ కొత్తగా వేసిన బొప్పాయి తోటలను అంజూర మరియు బంతి తోటలను పరిశీలించి వాటిలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు ఉల్లి రైతులు వర్షాలు పడే సమయంలో తీసుకోవలసిన తగు జాగ్రత్తలు ఉల్లి పంట పొలాల్లో నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు తీసివేయాలి ఉల్లి పంట వర్షాలకు తట్టుకోవడానికి 19:19:19 మూడు గ్రాములు మరియు ఫార్ములా-4. 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి వారికి సూచించారు గడ్డ కుళ్ళు నివారణకు 50%%ఔ% కాపర్ ఆక్సి క్లోరైడ్ 500 గ్రాములు ఎకరానికి ఇసుకలో కలిపి భూమిలో చల్లుకోవాలన్నారు ఉద్యాన శాఖ అధికారి మదన్మోహన్ కోడుమూరు మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు ప్రవీణ్ రైతులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ లోని బేడ బుడగ జంగం వారిని ఎస్ సి జాబితాలో చేర్చండి.

### కేంద్ర మంత్రితో సమావేశమైన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల. ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వెనుకబడి సంచార జాతిగా కొనసాగుతున్న బేడ బుడగ జంగం కమ్యూనిటీని షెడ్యూల్డ్ కాస్ట్ ( ఎస్. సి ) జాబితాలో కేంద్ర ప్రభుత్వం చేర్చి వారికీ న్యాయం చేయాలని కోరుతూ బుధవారం న్యూ ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత మంత్రి డాక్టర్. వీరేంద్ర కుమార్ ను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్టం లోని బేడ బుడగ జంగం కులస్తులను ఎస్ సి జాబితాలో చేర్చాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని "బెడ బుడగ జంగం కమ్యూనిటీని షెడ్యూల్డ్ కాస్ట్ జాబితాలో చేర్చే ప్రతిపాదనపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని" కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దీన్ని సిఫారసు చేసిందని, ఈ ప్రతిపాదన ఆమోదం లభిస్తే, చాలా కాలంగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న ఈ వెనుకబడిన వర్గానికి న్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రికి వివరించామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

## రాష్ట్ర సేవికా సమితి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల. రాష్ట్ర సేవికా సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు సూర్తీ దాయకమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం న్యూ ఢిల్లీ లో రాష్ట్ర సేవికా సమితి' మహిళా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్తీదాయక కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం కల్పించిన సహచర మహిళా పార్లమెంట్ సభ్యులు, ప్రత్యేకించి బాలివుడ్ నటి, ఎంపీ కంగానా రానాట్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదాలు చెప్పారు.

## అపెస్సా నంద్యాల జిల్లా నూతన సభ్యులకు అభినందనలు వెల్లువ



పల్లెవెలుగు ఆగస్టు 20:- అపెస్సా (ఆంధ్రప్రదేశ్ ఎకానామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ సబ్ఆర్డినేట్స్ అసోసియేషన్) నంద్యాల జిల్లా యూనిట్‌కు ఎన్నికైన నూతన సభ్యులకు జిల్లా అర్థగణాంక అధికారి (సీపీఓ) నంద్యాల, అధికారులు, ఉప జిల్లా క్రీడా అధికారి, కార్యాలయ సిబ్బంది, విభాగ ఉప-గణాంకాధికారులు, మండల సహాయ గణాంకాధికారులు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి






**- సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ..**

**- ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన క ృషి వెలకట్టలేనిది..**

**- రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: భారతదేశాన్ని ఆధునిక దిశగా తీసుకెళ్లిన దూరద ృష్టి కలిగిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని, ప్రపంచదేశాల్లో దేశాన్ని బలమైన దేశంగా చేయడానికి రాజీవ్ చేసిన క ృషి, సేవలు మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఇతర కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేకు కోసి వేడుకలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... దేశానికి సమాచార, సాంకేతిక రంగానికి పునాది వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. యువతకు శక్తి ఇచ్చిన నాయకుడిగా రాజీవ్ గాంధీ ఎప్పటికీ అందరికీ గుర్తుండిపోతారన్నారు. రాజీవ్ గాంధీ టెలీకమ్యూనికేషన్, రక్షణ, వాణిజ్య, విమానయాన సంస్కరణలు ప్రవేశపెట్టారని అన్నారు. విద్యావకాశాల సమానత్వం కోసం నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ను తీసుకొచ్చినట్టు గుర్తుచేశారు. యువత ప్రయోజనాలే లక్ష్యంగా ఐటీ, విద్య రంగాల్లో సంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ గాంధీ రాజకీయాల్లో కూడా వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు విప్లవాత్మక నిర?యాలు తీసుకున్నారు. 61వ రాజ్యాంగ సవరణతో ఓటేసేందుకు కనీస వయసు 21 నుండి 18 ఏళ్లకు తగ్గించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని ఎమ్మెల్యే అన్నారు. 91 పార్లమెంట్ ఎన్నికల్లో 40 శాతం టికెట్లను యువతకు కేటాయించి తాను మాటలకారి కాదని, చేతల్లో చూపిస్తానని రాజీవ్ గాంధీ నిరూపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## రాజీవ్ గాంధీ 81వ జన్మదినా వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల శాఖ

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు**

**చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ**



మొగుళ్ళపల్లి పల్లెవెలుగు ప్రతినిధి ఆగస్టు 20 జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొగుళ్లపల్లి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు మండల కేంద్రం లోని చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ మాజీ ప్రధానమంత్రి ఆయన 1944 ఆగస్టు 20వ తేదీన బాంబేలో జన్మించారు భారతదేశం స్వాతంత్రం సాధించే నాటికి ఆయన తాత ప్రధాన మంత్రి అయినప్పటికీ రాజీవ్ గాంధీ వయసు కేవలం మూడు సంవత్సరాలు అలాంటి వ్యక్తి భారతదేశానికి ఏడవ ప్రధానమంత్రి అతను 1984 నుండి 1989 వరకు ప్రధానమంత్రిగా వ్యవహరించారు ఆయన ప్రధానమంత్రి గా పనిచేశారు అలాంటి గొప్ప వ్యక్తి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో జరుపుకోవడం సంతోషకరమని అన్నారు.అలాగే చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మమ్మదు రఫీ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో భూపాలపల్లి నియోజకవర్గ అభివ ృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆపద వస్తే నేనున్నానని 108 లాగా ముందుండి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని మన నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేస్తున్నటువంటి మన ప్రియతమ నాయకుడు శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారి ఆదేశాల మేరకు ఇందిరా గాంధీ కుటుంబం నుంచి వచ్చినటువంటి రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకల్లో భాగంగా ఈరోజు మండల కేంద్రంలో జరుపుకోవడం అద ృష్టంగా భావిస్తూ గాంధీ కుటుంబం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు ఎంతో మేలు చేసిందని అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందని వారి పేర్ల మీద నిరుపేదలైనటువంటి వారికి పథకాలను ప్రవేశపెట్టి అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు రాజీవ్ ఆరోగ్యశ్రీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అలాగే 500 కే గ్యాస్ సిలిండర్ పేదలకు ఉచిత సన్న బియ్యం కార్డు లేని నిరుపేదలకు రేషన్ కార్డు లు ఇస్తూ ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలను ప్రవేశపెట్టి పేదలను అభివ ృద్ధి పథకంలో నడిపిస్తూ భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రము ఆదర్శ రాష్ట్రంగా అభివ ృద్ధి చెందుతుందని అన్నారు . కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్ ,మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించిన మహనీయుడు..

**సాంకేతిక విప్లవానికి ఆద్యుడు, దేశం కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడు రాజీవ్ గాంధీ నీలం మధు ముదిరాజ్..**

**చిట్కుల్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..**



పటాన్ చెరువు ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: భారత దేశాన్ని టెక్నాలజీలో పరుగులు పెట్టించి కొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టి కమ్యూనికేషన్ రంగంలో నూతన సంస్కరణలు తెచ్చిన ఘనత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భారతదేశంలో కంప్యూటర్ విప్లవానికి బీజంపోసింది రాజీవ్ గాంధీ అని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడుతూ కంప్యూటర్ యుగానికి పెద్దపీట వేసి భారీ సంస్కరణలు తీసుకొని వచ్చి సాంకేతిక విప్లవాన్ని అభివ ృద్ధి దిశగా నడిపించారని కొనియాడారు. ఇనార్మేషన్ టెక్నాలజీ అభివ ృద్ధి కోసం వివిధ రంగాలలోనీ టెలి కమ్యూనికేషన్ కంప్యూటర్ల ఉత్పత్తులపై ట్యాక్స్ లు తగ్గించి ఆ రంగాన్ని ప్రోత్సహించాడని తెలిపారు. ఆ సంస్కరణలతోనే ప్రస్తుతం దేశం టెక్నాలజీలో ముందుకు దూసుకుపోతుందని వివరించారు. దేశాన్ని మరింత అభివ ృద్ధి దిశగా నడిపించే ప్రయత్నంలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఘనత ఆ మహనీయుడి సొంతమన్నారు. భారత దేశ అభివ ృద్ధికి ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఆ మహానుభావుడిని ఆదర్శంగా తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణని ప్రపంచంలో అభివ ృద్ధి లో మేటిగా నిలిపేందుకు క ృషి చేస్తున్నాడన్నారు.

## లక్ష్మారెడ్డిపల్లి లోఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం




భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు.పవిత్ర శ్రావణమాసం పురస్కరించుకుని చివరి బుధవారం పోచమ్మ తల్లికి బోనాలతో మొక్కులు సమర్పించుకున్నారు.ఎంతో నియమ నిష'లతో మహిళలు ఉపవాస దీక్షలు చేపట్టి అమ్మవారిని పూజించారు.డప్పు వాయిద్యాల నడుమ,శివ సత్తుల పునకాలతో గ్రామ వీధులలో ఊరేగింపుగా బోనాలు నెత్తిన ఎత్తుకుని పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పోచమ్మ తల్లి దగ్గరికి చేరి వైభవంగా వేడుక నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో పాటు పాడిపంటలు సమ ృద్ధిగా పండాలని పోచమ్మ తల్లి ని కోరుతూ కోళ్లు,పొట్టేలను అమ్మవారికి బలి ఇచ్చి నైవేద్యంగా సమర్పించారు.ఇట్టి కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోకరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాళేశ్వరంలో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ



**అధికార యంత్రాంగం, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి .. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: కాళేశ్వరం వద్ద గోదావరి నది నీటి మట్టం పెరుగుతుండడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసునట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం కాళేశ్వరంలో గోదావరి, సరస్వతి ఘాట్ల వద్ద వరద ఉధ ృతిని ఎస్పి కిరణ్ ఖరే తో కలిసి పరిశీలించారు. బుధవారం ఉదయం 7 గంటలకు సి డబ్ల్యూసి నివేదిక ప్రకారం 12.220 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజల ప్రాణరక్షణలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆరోగ్య తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. నది పరివాహక గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందుగానే సమాచారం అందించడంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను గుర్తించి సురక్షిత ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితులలో సేవలు అందించడానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్డీ ఆర్ ఎస్ బ ృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు యంత్రాంగం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర సేవలకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రజలకు సూచనలు చేశారు వరద పరిస్థితులను ద ృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.నది తీర ప్రాంతాలకు వెళ్లరాదని తెలిపారు.వరద నీటిలో వాహన ప్రయాణాలు చేయరాదన్నారు.పిల్లలు, వ ృద్ధులను జాగ్రత్తగా ఉంచాలని తెలిపారు.అధికారులు జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు.ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ అత్యవసర సేవలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఏదేని అత్యవసర పరిస్థితిలో పోలీస్ కంట్రోల్ రూము 100 కు కాల్ చేయాలని తెలిపారు. పరిసరాల్లోకి ప్రజలు వెళ్లకుండా పోలీస్ పటిష్ట నియంత్రణ చేయాలని సూచించారు. ఎగువ ప్రాజెక్టు ల నుండి వరద వస్తున్నందున ఎప్పటికప్పుడు వరద సమాచారం ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.అనంతరం అన్నారం వెళ్ళు రహదారిలో చంద్రుపల్లి వద్ద కాజ్ వే పై నీళ్లు చేరిన ప్రాంతాన్ని పరిశీలించారు. పూర్తిగా నీరు తగ్గే వరకు ప్రజలను ప్రయాణాలు చేయకుండా భారీ కేడింగ్ కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యం దృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి అవసరమైన మరమ్మత్తులు చేయాలి జిల్లా కలెక్టర్

భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: కాళేశ్వరంలో గోదావరి ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణంలో అలసత్వం ప్రదర్శించిన దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం కాళేశ్వరం లో వరద ఉద ృతి పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఘాట్ వద్ద ఆర్చ్ నిర్మాణ పనులను పరిశీలించారు. దేవాదాయ శాఖ ఏ ఈ అశోక్ కు నిర్మాణంలో ఎందుకు జాప్యం జరుగుతుందని సరస్వతి పుష్కరాల సమయం నుండి ఇదే పరిస్థితి కొనసాగుతుంటే ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయామని అసంత ృప్తి వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు.పూర్తి చేయాలంటే ఇపుడు వర్షాలు వస్తున్నాయని కారణాలు చెప్పడం సరికాదని తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు.ప్రజల సౌకర్యం ద ృష్ట్యా నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి, అవసరమైన మరమ్మత్తులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**గణపురం పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డిపూర్ణచంద్రారెడ్డి**



భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మొరంచ వెంబడి నీట మునిగిన వరి పొలాలను అంచనవేసి రైతులకు నష్టపరిహారం అందించాలని ఘనపురం మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర?చంద్రారెడ్డి అన్నారు.గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరి పంట పూర్తిగా దెబ్బతిందని పొలాల్లో ఇసుక దిబ్బలు పేరికపోయాయని, పత్తి పంట నష్టం జరిగిందని పంట నష్టం విషయంలో ప్రభుత్వం స్పందించి వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి, జిల్లా అధికారులకు పూర?చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.గ్రామపంచాయతీలో పాలకవర్గాలు లేక వర్షాల కారణంగా దోమల నివారణలో జాప్యం జరుగుతుందని అధికారులు వెంటనే స్పందించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు.

## సిఐని కలిసిన మాజీ యాదవ సంఘం అధ్యక్షుడు




భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ రావును బుధవారం గాంధీనగర్ గ్రామ యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు మంకు రమేష్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐనీ శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్



**- అందుబాటులో ఆరు అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సులు.. మొత్తం సీట్లు 172..**
**- ఈనెల 28తో ముగియనున్న దరఖాస్తు గడువు..**
**- పదో తరగతి ఉత్తీర?త పొందిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి..**
**- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏటీసీ గోడ పత్రికను ఆవిష్కరణ**

భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: యువతలో వ ృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామీణ ప్రాంత నియోజకవర్గ కేంద్రాల్లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను(ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జుమ్లా నాయక్, కళాశాల సిబ్బంది, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఏటీసీ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భూపాలపల్లిలో సుమారు రూ. 42.64 కోట్లతో కొత్తగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏటీసీలో రెండేళ్ల కాల పరిమితి కలిగిన ఆరు అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. పదో తరగతి పాస్ అయిన భూపాలపల్లి నియోజకవర్గ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఏడాది కోర్సులల్లో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా, రెండేళ్ల కాలపరిమితితో ఉన్న కోర్సులు బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైర్, అడ్వాన్సుడ్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ పురుషులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మొత్తం 172 సీట్లు ఉన్నాయని, నియోజకవర్గం విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియాగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈనెల 28వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకునేవారికి వెబ్ సైట్ చిరునామా %ళ్ట్రజూం:/ఱ్ఱ్.వశ్రీఖఅస్త్రుఖు.ద్రశీఙ.ఱఅ% ను సందర్శించి రూ. 100 రుసుము చెల్లించాలని సూచించారు.



## యువ శాస్త్రవేత్తకు అంతర్జాతీయ గుర్తింపు



భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: భూపాలపల్లి క ృష? కాలనీకి చెందిన బుర్ర మణిదీప్ గౌడ్ తన పరిశోధనతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాడు. గోవా బిట్స్ పిలానీ క్యాంపస్లో పీహెచ్.డీ చేస్తున్న ఆయన హెూలిన్ ప్రోటీన్ పై చేసిన అధ్యయనం ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రీయ పత్రిక ఫెబ్స్ లెటర్స్ లో కవర్ ఆర్టికల్ ప్రచురితమైంది. వైరస్లు బాక్టీరియాలను ఎలా విఛిన్నం చేస్తాయో ఆయన లోతుగా అధ్యయనం చేశారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని భూపాలపల్లిలో స్థానికులు, గౌడ సంఘం నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందడం యువతకు ప్రేరణ అని నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, సంఘం నాయకులు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, పనుగంటి హారిక శ్రీనివాస్ గౌడ్, శ్రీపతి సదానందం గౌడ్, శ్రీపతి చంద్రమౌళి గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీధర్ గౌడ్, గండి చిరంజీవి గౌడ్, పెరుమాండ్ల రేవంత్ గౌడ్, శ్రీపతి కార్తీక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన ఎరువులు సరిపడ మోతాదులో అందుబాటులో ఉంచాలి :జిల్లా కలెక్టర్

### ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ



భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: మహాదేవపూర్లోని పి.ఏ.సి.ఎస్ ఎరువుల దుకాణాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందరరేగా దుకాణంలో ఎరువుల నిల్వలు, రైతులకు అందజేస్తున్న విధానం, రికార్డులను పరిశీలించారు. రైతులకు అవసరమైన ఎరువులు సరిపడ మోతాదులో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే ఎరువుల పంపిణీలో ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రైతుల అవసరాలను బట్టి తక్షణమే సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాన్ని ద ృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతుల అవసరాలను ద ృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంత రైతులకే ఇవ్వాలని, బయటి రైతులకు ఇవ్వొద్దని ఆదేశించారు. ఈ సందరరేగా పట్టా దారు పాసు పుస్తకాలు లేని రైతులకు ఏ విధంగా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సాగు విస్తీరా?న్ని బట్టి 2 నుండి 3 బస్తాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రయివేటు డీలర్లు యూరియాకు ఇతర ఎరువులు లింకు పెట్టి ఇవ్వొద్దని అలా చేస్తే పోలీస్ కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్స్ రద్దు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. పంటలకు ఒకే సారి యూరియా వేయకుండా విడతల వారిగా ఏ మేరకు వినియోగించాలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల విక్రయాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, ఎక్కడైనా కొరత ఏర్పడితే ప్రత్యామ్మయ ఏర్పాట్లు తో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ సుప్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి :జిల్లా కలెక్టర్





భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: యూరియా సరఫరాపై రైతు లకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ద ృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం యూరియా సరఫరాపై క్యాంపు కార్యాలయం నుండి వ్యవసాయ, సహకార, సహకార సంఘాల సీఈఓలు, మార్క్ ఫెడ్ అధికారులతో వీడియో కానెరేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ పంటలకు అవసరమైన యూరియా రైతులకు అందేలా అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసుల పంటలు ఒకేసారి సాగు చేయడం వల్ల యూరియా వినియోగం పెరిగినట్లు తెలిపారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించి రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రైవేటు డీలర్లు యూరియా కొనుగోలుకు ఇతర యూరియా తీసుకోవాలని లింకు పెట్టొద్దని పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రతి రోజు ఎరువుల స్టాకు వివరాలు ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, అవసరాన్ని బట్టి నిల్వలున్న చోట నుండి తీసుకుని కొరత రాకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను అధికారులు, టాస్క్ టీములు ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయిలో స్టాకు ఎంత ఉందో క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. మండలాల వారిగా పంటల సాగు ఎంత అయ్యింది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్ధవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి అంశాలను ముందస్తుగా అంచనా వేసుకుని కొరత రాకుండా చూడాలన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. టాస్క్ ఫోర్స్ బ ృందాలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని తనిఖీ చేయాలని, మన జిల్లా నుండి బయటికి ఎరువులు వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత రెండు నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన వ్యక్తుల వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు.

జిల్లాలో అవకాశం ఉన్న ప్రత్యామ్నాయంగా నానో యూరియా ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, సహకార అధికారి వాలియానాయక్, మార్క్ ఫెడ్ డిఎం, సహకార సంఘాల సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏఓలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐని కలిసిన బీజేపీ నేతలు




భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కరుణాకర్ రావును బుధవారం మండల బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా సీఐని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, దుగ్గిశెట్టి పున్నం చందర్, మహిళా నాయకురాలు బొల్లం అరుణ, మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి వడ్డెం రాజశేఖర్, బిల్లా దేవేందర్, రేపాక సంతోష్, భూక్యా హరిలాల్, దూడపాక సతీష్, సందీప్, దూడపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషీ చేస్తుంది

**పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క**
**తెలంగాణ లో మొట్టమొదటి మహిళా పోలీస్ అధికారుల రాష్ట స్థాయి సదస్సు ప్రారంభించిన సీతక్క**

రాజేంద్రనగర్ ఆగస్టు 20 ( పల్లె వెలుగు ప్రతినిధి ): మహిళా శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషీ చేస్తుందని తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివ ృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా సంక్షేమం అండ్ శిశు అభివ ృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో మొట్టమొదటి మహిళా పోలీసు అధికారుల రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ అనసూయ సీతక్క హాజరై ప్రారంభించారు. ముందుగా తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ఐపీఎస్ ఈ మొదటి మహిళా పోలీస్ అధికారుల రాష్ట్ర స్థాయి సదస్సు లక్ష్యాలను, సదస్సులో చర్చించే ముఖ్య అంశాలను మంత్రికి వివరించారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో కానిస్టేబుల్ నుంచి డీజీపీ స్థాయి అధికారులు అందరూ ఐదు గ్రూపులుగా చర్చించి ఒక నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేస్తారని అభిలాష బిస్త్ తెలిపారు. సందరరేగా మంత్రి సీతక్క మాట్లాడుతూ......మహిళా అధికారులందరూ అంకితభావం, క్రమశిక్షణ మరియు గౌరవంతో పనిచేయాలని కోరారు. ఈ సదస్సులో పాల్గొన్న మహిళ అధికారులకు మీరంతా ధైర్యం, నిబద్ధతతో పనిచేస్తూ పరిస్థితులకు అనుగుణంగా మార్పు జరగాలని ఆమె కోరారు. ఈ సదస్సులో మీ సమస్యలపై చర్చించి మంచి సూచనలను రూపొందించాలని ఆమె కోరారు. మహిళా అధికారుల సంఖ్య పెరుగుతున్నందున గర్వపడుతున్నామని మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని,గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళ పోలీస్ అధికారులకు పూర్తి ప్రోత్సహం అందిస్తామని, భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మహిళా పోలీస్ అధికారుల శిక్షణ భద్రత మరియు సౌకర్యాలపై ప్రత్యేక ద ృష్టి పెడతామని ఆమె తెలిపారు. మహిళా పోలీసుల సమస్యల కోసం డీజీపీ ప్రత్యేకమైన ఒక సెల్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆమె సూచించారు. మహిళా పోలీసుల కోసం తమిళనాడు ఇతర రాష్ట్రాల తరహా మహిళా అధికారులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించిన విధంగా వాటిని స్టడీ చేసేందుకు ఒక టీంను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఇంకా మహిళ అధికారుల ఆరోగ్యం కోసం మరియు మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీతక్క కోరారు. ముఖ్యంగా మహిళా పోలీస్ అధికారులే పోలీస్ స్టేషన్లో బాధితులుగా మారవద్దని ఆమె సూచించారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 90 పోలీస్ స్టేషన్లు, ఇతర యూనిఫామ్ డిపార్ట్మెంట్స్ అయిన జైలు శాఖ అటవీ శాఖల నుంచి దాదాపు 400 మంది మహిళా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సులో మంత్రి సీతక్కను అకాడమీ డైరెక్టర్ మరియు ఇతర సీనియర్ అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర నుండి హాజరైన డిఐజి వినీత్ ను స్వాతి లక్రా ఐపీఎస్, అడిషనల్ డీజీ బాలనాగదేవి ఐపీఎస్, అడిషనల్ డీజీ చారు చిన్హా ఐపీఎస్, అడిషనల్ డీజీలను మెమొంటోలతో అకాడమీ డైరెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారుల గురించి మరియు ముఖ్య అతిథి గురించి అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జి. కవిత స్ఫూర్తిదాయకమైన పరిచయ కార్యక్రమం, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ఐపీఎస్, స్వాతి లక్రా ఐపీఎస్, అడిషనల్ డీజీ బాలనాగదేవి ఐపీఎస్, అడిషనల్ డీజీ చారు సిన్హా, అడిషనల్ డీజీ రమ రాజేశ్వరి ఐపీఎస్, డిఐజి ఎస్పీ స్థాయి అధికారులు మరియు అకాడమీ ఇండోర్, ఔట్డోర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి

**- బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**
**- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత**



భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఓసీ త్రీ మట్టిని ఉంచితంగా అందించాలి బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్ కు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..గణపురం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో అర్హులైన లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకుంటున్నారు. అయితే గ ృహ నిర్మాణంకు మట్టి తప్పనిసరి అవసరం ఏర్పడుతుంది, కానీ ఆయా గ్రామ పంచాయతీల్లో మట్టి లభ్యత లేకపోవడం, ఉన్న ప్రాంతంలో మట్టి తీసేందుకు ఇరిగేషన్, రెవెన్యూ శాఖ నుండి అనుమతి లేకపోవడంతో ఇంటి నిర్మాణ లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని 17 గ్రామపంచాయితీల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి లబ్ధిదారులకు ఆయా గ్రామ పరిధిలో మట్టి లభ్యత లేదనందున సింగరేణి ఓసీ త్రీ మట్టిని సింగరేణి అధికారులతో మాట్లాడి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇప్పించాలని ఎంపీడీవోను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు సోమా దామోదర్, దుగ్గిశెట్టి పున్నం చందర్ మహిళా నాయకురాలు బొల్లం అరుణ మండల ప్రధాన కార్యదర్శి చెలమల ప్రవీణ్, కోశాధికారి వడ్డెం రాజశేఖర్, భూక్యా హరిలాల్, రేపాక సంతోష్ దూడపాక సతీష్, రాజేష్, సందీప్ పాల్గొన్నారు

## వికలాంగులు మరియు చేయూత దారుల పెన్షన్ల పెంపుకై ఈనెల 24న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



**పల్లెవెలుగు/జహీరాబాద్:** ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి అధ్యక్షతన, రాయి కోటి రాయికోటి నరసింహులు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ ల సమన్వయంతో ఎన్ కన్వెన్షన్లో హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ఇంచార్జి జలదానికి నర్సింగ్ రావు మాదిగ మాట్లాడుతు.. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుండే వికలాంగులకు రూ 4000 ఉన్న పెన్షన్ రూ.6000 చేస్తామని, అలాగే వ ృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు మరియు ఇతర చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 2016 నుండి 4000 పెంచుతామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారం పీఠం మీద కూర్చోగానే ఇచ్చిన హామీలను మరచిపోయి మోసం చేసిందని అందులో భాగంగానే పద్మశ్రీ మందక ృష? మాదిగ గారు జహీరాబాద్ పట్టణానికి విచేస్తున్న సందరరేగా జహీరాబాద్ నియోజకవర్గము నుండి వికలాంగులు వ ృద్ధులు వితంతువులు మరియు పెన్షన్ దారులు అందరూ ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో... జైరాజ్ మాదిగ న్యాల్కల్ మండల ఇంచార్జి, మైకల్ మాదిగ ఝురాసంగం మండల అధ్యక్షులు,రవికుమార్ కోహిర్ మండల అధ్యక్షులు, నిర్మల్ మాదిగ మొగుడంపల్లి మండల అధ్యక్షులు,రాజు, మనోజ్, నగేష్,యేసప్ప,రాజేందర్, సింగితం రాజు, అబ్రహం మాదిగ తదితరులు పాల్గొన్నారు

# ఎరువుల దుకాణాలలో యూరియా నిలువలను తనిఖీ చేసిన అధికారులు.



**కేసముద్రం, ఆగస్టు 20( (పల్లె వెలుగు** కేసముద్రం మండలం తాల్లపూసపల్లి గ్రామంలో ఎరువుల దుకాణాన్ని మండల ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణాభివ ృద్ధి అధికారి మధుసూదన్ రాజు, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్నతో కలిసి ఎరువుల దుకాణాలలో గల యూరియా నిల్వలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, బ్యాలెన్స్, పిఓఎస్ మిషన్ బాలన్స్, గోదాం బ్యాలెన్స్, స్టాక్ బోర్డు వివరాలు, ఇన్ వాయిస్ తనిఖీ చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఎరువుల నిలువలను ఉంచుకొని డీలర్లు ఎవరైనా యూరియా రైతులకు సరఫరా చేయకపోయినా, అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు పిఓఎస్ మిషనుతో ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్ జీరాక్సు ద్వారా మాత్రమే యూరియాను, ఇతర ఎరువులను సప్లై చేయాలని కోరారు. నియమ నిబంధనలు అతిక్రమించిన ఎరువుల డీలర్ల పై నిత్యవసర వస్తువుల చట్టం 1955, ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్కులు, ఇన్ వాయిస్, స్టాక్ బోర్డులు అప్డేట్ చేయాలని సూచించారు. నానో యూరియా మీద రైతులకు అవగాహన కల్పించి, పైపాటుగా పిచికారి చేసి వివిధ పంటలలో మంచి పంట దిగుబడులను పొందాలని సూచించారు. దఫాల వారీగా యూరియా వస్తున్నందున రైతులు ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో వినాయక చవితి కరపత్రాల పంపిణిలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ.



**చాగలమర్రి , ఆగస్టు 20 (పల్లె వెలుగు** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో వినాయక చవితి పండుగ కరపత్రాలు శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం వినాయక చవితి పండుగ 5 రోజులు రావడంతో పూజలు పుష్కలంగా చేసి శ్రీ వాసవి యువజన సంఘం ఆధ్వర్యములో వినాయక చవితికి వినాయకుడికి విశేష పూజలు జరిపించాలని ఆయన కోరారు.అదే విధంగా శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ మాట్లాడుతూ వినాయకచవితి పండుగకు ప్రతి ఒక్క కమిటీ సభ్యులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకదార లక్ష్మణ బాబు , ఉపాధ్యక్షులు క ృష?ం శివ ప్రసాద్ , తొమంద్రు మల్లికార్జున , కార్యదర్శి కూరపాటి రామక ృష? వర ప్రసాద్ ,సహాయ కార్యదర్శులు బచ్చు సుబ్రమణ్యం , మాలేపటి వెంకటేశ్వర బాబు, ముడియం జ్వాలా నరసింహులు , కోశాధికారి తొమ్మంద్రు నాగేంద్ర గుప్తా , సహాయ కోశాధికారులు సుంకు జగదీష్ కుమార్ , బచ్చు శ్రీనివాసులు ,కమిటీ సభ్యులు , శ్రీ వాసవి యువజన సంఘం అధ్యక్షుడు తొమ్మంద్రు వినోద్ కుమార్ , ఉపాధ్యక్షులు కామిశెట్టి మధుసూధన్ రావు , బచ్చు సుగుణాకర్ , కార్యదర్శి బింగుమల్ల హరిక ృష? , ఉప కార్యదర్శులు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , వందవాసి శివసుబ్బ చక్రధర్ , తలుపుల సునీల్ కుమార్ , కోశాధికారి లింగం రంగనాథ్ , ఉప కోశాధికారి కామిశెట్టి సుబ్రమణ్యం , కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది రెండవ ప్రమాద హెచ్చరికలను దాటి ప్రవహిస్తుంది

## గౌరారం వాగు బ్రిడ్జిని వరద నీరు

## అక్కినేపల్లి మల్లారంలో అధికారులు మకాం



**ములుగు జిల్లా బ్యూరో, ఆగస్టు 20( (పల్లె వెలుగు** గోదావరి నదితుపాకులగూడెం సమ్మక్క సాగర్ వద్ద 84.20 అడుగులతో రెండు ప్రమాద హెచ్చరికను దాటిప్రవహిస్తున్నది. రామన్నగూడెం వద్ద 74. 33 అడుగులతో 15.82 మీటర్లతో 10 లక్షల 43 వేల 280 క్యూసెక్కుల భారీ ప్రవాహం ఉండడంతో అధికారులు మధ్యాహ్నం 2 గంటలకు 2వ, ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో గోదావరి ముంపు ప్రాంతాలలోని ప్రజలను రెవిన్యూ. పోలీస్, పంచాయతీరాజ్ అధికారులు అప్రమత్తం చేశారు. మంగపేట వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో బ్యాక్ వాటర్ పోటు గౌరారంవాగు కొత్త బ్రిడ్జీ వరకు చేరింది. 2వ, ప్రమాద హెచ్చరిక జారీ చేయడంతో అధికారులు మండల కేంద్రంలోని వాగులోతట్టు ప్రాంతాలైన పొద్మూరు, ముస్లింవాడ, వడ్డెర కాలనీ ప్రజలను అప్రమత్తం చేసి ఏఓణంలోనై పునరావాస కేంద్రాలకు తరలేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.మండలంలోని అకినేపల్లి మల్లారం, కమలాపురం గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాల ప్రజలను హెచ్చరించినట్లు తెలిపారు. మండల కేంద్రంలో డీటీ మల్లేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సురేష్, అకినేపల్లి మల్లారంలో తహసీల్దార్ తోట రవీందర్, ఎస్సై తిరునగరి వెంకటరంగ సూరి, ఎంపీడీవో భద్రులు మకాం వేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, మంత్రి సీతక్కకు వివరిస్తున్నట్లు తెలిపారు.

# నేషనల్ బెస్ బాల్ కు ఎంపికైన కె వీ సుబ్బారెడ్డి కళాశాల విద్యార్థి



**ఆళ్లగడ్డ ప్రతినిధిఆగష్టు 20,(పల్లె వెలుగు**ఆళ్లగడ్డ లోని కె వీ సుబ్బారెడ్డి జూనియర్ విద్యార్థి నరసింహ నేషనల్ బేస్ బాల్ క్రీడకు ఎంపిక అయ్యారు. ఈ సందరరేగా కె వీ సుబ్బారెడ్డి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి విద్యార్థి నరసింహా ను జ్ఞాపిక తో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మా విద్యార్థి నరసింహ ఈ నెల 21 వ తేదీన మహారాష్ట్ర లో జరగనున్న మీట్ లో పాల్గొనడం హర్షనీయం అన్నారు. అలాగే విద్యార్థి ప్రతిభతో కళాశాలకు, సొంత ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.క్రీడాలతో పాటు చదువు లో కూడా మంచి ప్రతిభ కనపరచాలని ఆయన తెలిపారు.

## శ్రీశైలంలో అటవీ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి!

**శ్రీశైలంలో కలకలం.. టీడీపీ ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు!**
**సిబ్బందిని కిడ్నాప్ చేసి చితకబాదారని తీవ్ర ఆరోపణలు**
**పులి హత్య కేసులో పెట్రోలింగ్ చేస్తుండగా ఈ ఘటన**
**ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డిపై పోలీసులకు బాధితుల ఫిర్యాదు**
**ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్.. దర్యాప్తునకు ఆదేశం**
**ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సిబ్బందిపై దాడిని ఖండించిన సంఘాలు**

నంద్యాల జిల్లా శ్రీశైలంలో అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు ప్రభుత్వ ఉద్యోగులపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే బి. రాజశేఖర రెడ్డి, ఆయన అనుచరులు తమను కిడ్నాప్ చేసి, గంటల తరబడి దాడి చేశారని అటవీ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళితే, శ్రీశైలం టైగర్ రిజర్వ్ పరిధిలోని నెక్కంటి ఫారెస్ట్ రేంజ్‌లో పనిచేస్తున్న కొందరు అధికారులు మంగళవారం రాత్రి విధుల్లో ఉన్నారు. పులి హత్యకు సంబంధించిన కేసులో భాగంగా చెక్-పోస్ట్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, ఎమ్మెల్యే రాజశేఖర రెడ్డి తన అనుచరులతో అక్కడికి చేరుకున్నారని బాధితులు తెలిపారు. ఆ సమయంలో తమపై తీవ్ర స్థాయిలో దూషణలకు దిగారని, "మా ప్రభుత్వమే అధికారంలో ఉంది.. అయినా మా ఆదేశాలు పాటించరా, మాకు సహకరించరా?" అంటూ బెదిరించారని వాపోయారు.

## రోడ్లపై గుంతలతో ప్రయాణికుల అవస్థలు.

### మరమ్మత్తులు చేపట్టాలంటూ ఆటో డ్రైవర్ దీక్ష.



**కేసముద్రం, ఆగస్ట్ 20 పల్లె వెలుగు** రోడ్లపై పడిన గుంతల వల్ల ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, ఆపరేషన్ చేయించుకున్న వారు పడుతున్న అవస్థలు చూడలేక రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలంటూ కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన ఆటో డ్రైవర్ వల్లందాసు సతీష్ ఒకరోజు దీక్ష చేపట్టారు. ఆర్ అండ్ బి శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అంబేద్కర్ సెంటర్ నుండి దర్గా వరకు గుంతలు పడ్డ రోడ్ల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గర్భిణీ స్త్రీలని, ఆపరేషన్ చేసుకున్న వారిని, సాధారణ ప్రయాణీకులని ఆటోలో తీసుకుపోతున్న క్రమంలో వాళ్లు పడుతున్న వేదనలకు చలించిపోయినట్లు సతీష్ తెలిపాడు. కలెక్టర్ గత సంవత్సరం నుండి రోడ్లపై గుంతలు పడినా పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయమని, కలెక్టర్ స్పందించి రోడ్లకు కనీస మరమ్మతులతో ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశాడు. లేని పక్షాన ధర్మసమాజ్ పార్టీ తరపున మహా ధర్నా నిర్వహించి, మరో నాలుగు రోజుల్లో అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపడతానని డిమాండ్ చేశారు. ఇది ప్రజా పాలన కాదు ఇది రెడ్డి పాలనని అర్థమవుతుందని, ఈ ప్రభుత్వం ప్రజా పాలన అయితే వెంటనే స్పందించి రోడ్ల మరమ్మత్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## గండిపేట్ మండలంలోని ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది.



**రంగారెడ్డి గండిపేట్ పల్లె (వెలుగు ప్రతినిధి):** జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం (%ఖీ=ూ%): 1790 ఫీట్లు ప్రస్తుతం నీటిమట్టం: 1788.60 ఫీట్లుపూర్తిస్థాయి సామర్థ్యం: 3.9 టీఎంసీలుప్రస్తుతం నిల్వ: 3.579 టీఎంసీలుజలాశయంలో నీటిమట్టం పెరగడంతో, రెండు గేట్లు ఒక్క ఫీట్ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు. విడుదల అవుతున్న నీరు: 1200 క్యూసెక్కులు.

## జెడి మల్లంపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత కుసుమ జగదీష్ అన్నజయంతి వేడుకలు.



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (పల్లె వెలుగు న్యూస్)** ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీష్ జయంతి సందరరేగా జేడీ మల్లంపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్లంపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందరరేగా మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాసు మాట్లాడుతు జగదీష్ అన్న టిఆర్ఎస్ పార్టీ ఆవిరవేం నుండి పార్టీ కోసం, తెలంగాణ ఉద్యమంలో ఏవిందంగా కష్ట పడ్డారో కర్యకర్తలకు వివరించారు.జగదీష్ అన్న ఈ సమయంలో మనతో లేకపోవటం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి తల్లి తండ్రులు కుసుమ సులోచన- ఆదినారాయణ మల్లంపల్లి టౌన్ అధ్యక్షుడు శ్రీధర సంతోష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ చంద్ర కుమార్, మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్, దేవ నగర్ మాజీ సర్పంచ్ బోరాల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు నారోజు హరినాథ్, ములుగు జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణికుంట్ల సురేష్, చిట్టి రెడ్డి శ్రీనివాసరెడ్డి మనోహర్ స్వామి, గణపతి సురేష్ రమేష్ సతీష్ మధు సందీప్ వికాస్ శంకర్ కుమార్ లు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న బంగారాన్ని రికవరీ చేసి అప్పగించిన పోలీసులు



**భూపాలపల్లి ఆగస్టు 20 పల్లె వెలుగు ప్రతినిధి:** దీక్షకుంట గ్రామానికి చెందిన పక్కల రాజమ్మ అనే మహిళ తన బంగారు నగలను పోగొట్టుకోగా భూపాలపల్లి సిఐ నరేష్,ఎస్సై మచ్చ సాంబమూర్తి చాకచక్యంగా వ్యవహరించి వాటిని రికవరీ చేసి ఆమెకు అప్పగించారు. సిఐ మాట్లాడుతూ రాజమ్మ బ్యాంకుకు వెళ్తున్నప్పుడు పర్సులో ఉన్న బంగారు ఆభరణాలను పోగొట్టుకున్నారు. సీసీ కెమెరాల సహాయంతో వాటిని గుర్తించి రికవరీ చేసి బాధితురాలికి అప్పగించారు. అనంతరం స్థానికులు పోలీసులని అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర సీఎస్ కార్యాలయానికి అనుకోని 'అరుదైన' అతిథి!

**సీఎస్ రామకృష్ణరావు కార్యాలయంలో ప్రత్యక్షమైన అరుదైన చిలుక**
**డెస్క్‌పై వాలిన చిలుకను విశ్రాంతి తీసుకోనిచ్చిన సిబ్బంది**
**అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించిన సిబ్బంది**
**ఆఫ్రికన్ గ్రే చిలుకగా గుర్తించిన అటవీ శాఖ అధికారులు**

తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అనుకోని 'అరుదైన' అతిథి విచ్చేశారు! ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక ృష?రావు కార్యాలయంలో అరుదైన జాతికి చెందిన చిలుక ఒకటి ప్రత్యక్షమైంది. ఆయన ఛాంబర్?లోకి ఒక్కసారిగా ప్రవేశించిన ఆ చిలుక నేరుగా ఒక డెస్క్‌పై వాలింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి వచ్చిన ఆ అరుదైన చిలుకకు సిబ్బంది కొంతసేపు విశ్రాంతినిచ్చారు. అనంతరం అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అటవీ శాఖ సిబ్బంది సచివాలయానికి చేరుకుని, అది ఆఫ్రికన్ గ్రే చిలుక అని నిర్ధారించారు. ఆ పక్షిని వారు తమ వెంట తీసుకువెళ్లారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com